KEECHAKA-VADHA

OR

SIRENDHRI.

BY

Late Kollachallam Sreenivasa Rao Garu,
PLEADER.
BELLARY

PUBLISHED BY

K. SATHRUGHNA RAO.

FIRST EDITION.

PRINTED AT THE ANDHRA PRESS, BELLARY.

1924

శ్రీ

కీచకవధ

అను

(ప్రైజి.)

నాలుగంకములు

తెలుంగు నాటకము

ఇది

బళ్ళారిలో వకీలుగా నుండిన

కీ. శే. బ్రహ్మశ్రీ కోలాచలం శ్రీనివాసరావుచే

రచియింపఁబడినది.

కె. శత్రుఘ్నరావుచేఁ

ప్రకటింపఁబడినది.

మొదటికూర్పు.

బళ్ళారి.

ఆంధ్రముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1924

వెల రు. 1—8—0

ఈనాటకమునందు వచ్చుపాత్రలు.

పురుషపాత్రలు

ధర్మరాజు
భీమసేనుడు
అర్జునుడు
నకులుడు
సహదేవుడు
ఋషులిరువురు
ఈశ్వరుడు
మూకాసురుడు
ఇంద్రుడు
ధౌమ్యుడు
బ్రాహ్మణులు
దుర్యోధనుడు
దుశ్శాసనుడు
కర్ణుడు
శకుని

అశ్వత్థామ
ద్రోణుడు
భీష్ముడు
వేగులవారు
బృహస్పత్యాచార్యులు
శుక్రాచార్యులు
పంటలగుడు వెంకట
జెట్టిమల్లయ్య
విరటుడు
కంకుభట్టు
మంత్రిసుకీర్తి
జెట్టిప్రతాపుడు
జెట్టివీరసింగు
వలలుడు
గోపపాలురు

స్త్రీపాత్రలు.

ద్రౌపది
ఊర్వశి
ఉత్తర

సుదేష్ణ
కలభాషిణి
మధుకలాలస

నాంది.

సూత్రధారుఁడు.

క॥ కాశ్యపసగోత్రజుఁడు తెలగాణ్యద్విజుఁడు
భాసురుండగు శ్రీ సేతుపతి సుతుండు
కలఁడు కోలాచలాంచిత కులములోన
శ్రీనివాసుం డనఁ బరఁగిన మానసుండు.

అనుసంధానము ౹

సీ. భాసిత కవిసార్వభౌముఁడై నాటక
కవి చక్రవర్తియై క్రాలు నెవఁడు
ప్రాపంచ నాటక ప్రభవార్జితాదులఁ
ప్రకటించి బోధించు ప్రాజ్ఞుఁ డెవఁడు
చరితాంశ నాటక సారపూరితముగా
రూపకంబు లొనర్చె రూఢి నెవఁడు
స్వల్పకాలమునం దనల్ప నాటక కావ్య
రచనల కోటిచె రహి నెవండు.

గీ. అభినయ జ్ఞాన సంపూర్ణ తాధికారి
యై చెలంగెడు రసిక శిఖావతంసు
డెవఁడు బళ్ళారిపురములో నెలమిఁగాంచు
నిఁగనినట్టి కే. శ్రీనివాసుఁడతఁడె.

శ్రీ

విరాటపర్వము
కీచకవధ

ప్రథమాంకము-ప్రథమరంగము.

ద్వైతవనము: ధర్మభీమనకులసహదేవులు-ద్రౌపది.

ద్రౌపది:— (నడవలేక ఆయాసపడుచు), ప్రాణనాథా! నేమింకొకయడుగిడ జాలను

గీ॥ కఠినకానలలోన గాలూదగాజాల
నడవజాలనకట యడవిలోన
బడలినాను నేను పదములు తొట్రిలు
నిజము ప్రాణనాథ నిలువజాల.

అహో! అవృద్ధధృతరాష్ట్రుడు పాపాత్ముండై కొడుకుపలుకులు విని, భ్రాతరాజ్యవిభవంబుగొని, భూతలంబునుండి మము వెలువరించి యిట్లు ధన్యుడాయెగాబోలు. ఆకలుషాత్మకుని, హృదయంబు, పాషాణంబుకంటె కఠినంబుగాబోలు. ప్రాణపతీ! చెరబడిన సింగపుపిల్లలవలె భవదాజ్ఞానిగళంబునకట్టుబడినీయనుజులు తపించుచున్నారు. బాహుసహస్రంబులుగల కార్తవీర్యార్జునుకంటెను బలాఢ్యుడైన మనయర్జునుడు కాఱడవిలో నిద్రాహారంబు వదలి తపంబుసేయబూనెను. పదివేలగజముల బలముగల బలశాలియైన అనిలసుతుండు కాఱడవిలో గ్రుమ్మరి కాయగూరలుతిని ప్రేవడెను. జూచితివియా! ధర్మజా మీ క్షమాగుణంబుగాదే యింతటి ముప్పునకుం దెచ్చెను. సంతతక్షముండు, సంతతతేజుండు వీరిరువురు దోషంబులని శాస్త్రంబులు పలుకవె. అనవరతంబు పలువిధముల మనకు నపరాధములు చేయుపాపి కౌరవులజూచి సహింపనగునే. హా నాథా! మీ అనుజులు తమతేజంబు తూ

దుర్యోధనాదులపై బ్రసరింపజేసి యున్నవాఁడు. వారిమనోభీష్టంబు దీర్చి నాకు సంతసంబు గల్గింపరాదే.

భీము.. మ॥ చిరకాలార్జితమైన రాజ్యవిభవ శ్రీ నెల్లఁబోకార్చి మం
దిరముల్గానకచిక్కులంబడెనయో పీసత్త్వముల్ బూని
శీకరపన్యాంబులఁబోలె కానసములఁ గష్టంబులఁ జెం
దుచుఁ గాపురమేఁ దగ్గజులట్టులుండ మనకుఁ గర్తవ్య మేయోచింపుమా.

పితృపితామహసంక్రమమైన రాజ్యంబు స్వబలపౌరుషంబుచే గాపాడకనే యమకాలాదుల నెదిరించి ప్రతాపములఁ జల్పుచుంటిమి ఇట్టియెడ మనమేమి శాంతివహించిన బ్రాహ్మణులమా? సింహముల నోటనున్న అమిషము గోమాయువు హరించినట్టుల మన రాజ్యశ్రీని ఆ కౌరవాధములు హరించి మనమెంతటి దుఃఖులని తలఁచరు గదా! దుష్టాత్ములను దుర్జనులను ధాత్రిమననిచ్చుట యధర్మంబుగాదా! ధర్మకామప్రభవంబు సర్వార్థసాధనంబైనయర్థంబు విడిచి దున్నలనట్లు నిర్వేదింపనగునె, సమయాతిక్రమభీతిని తమాయతులము మునుగని పరాక్రమహీనులమని దుష్టాత్ములగు దుర్యోధనాదులు దలంపరా? శత్రులనోర్చి రాజ్యలక్ష్మినపహరించి పాత్రులకర్థమిచ్చి పుణ్యంబార్జించుట క్షత్రియధర్మంబుకాదా? అమితబలపరాక్రమవంతులైన యనుజుల మాయోపాయములఁగాయెఁబరా? అన్నా! మనకీకష్టంబులు వలదు. అమరాత్మజుండగు దుర్యోధనురాజ్యంబిప్పుడు కుక్కముట్టిన హవిస్సువలె దూషితంబైనది కావున వారల నాశన బ్రాహ్మణవరులనీ కనురక్తులై భవద్రాజ్యంబపలచియుండుదురు. మంచిసమయంబిది. సన్నాహంబైన రథంబెక్కి గదాధరంబున కటిముఖుండవై శత్రుగణంబు వెల్లడింపుము. విక్రమదర్పంబు జూపుము. ధార్తరాష్ట్రకదళీకాంతారవిచ్ఛేదము గావింపుము. మదాభాహువగు దాని హతికినీ అహితులను గురిసేయుము. అరివరులనోర్చి సాగరపరివృతభూచక్రంబేలుము. తమోవిముక్తుండైన చంద్రునిబోలి వెలుఁగుము.

అనుబంధము. 2.

ధర్మజుఁడు:— అనుజా! నీవచనంబులు అత్యంతమహిమాన్వితములు. అయినను పెద్ద

లుంపఁబడసు పండ్రెండేండ్లు అరణ్యవాసంబును పదుమూడవయేడు అజ్ఞాతవాసంబును సలుపుదుమని ప్రతిజ్ఞవలికి యిప్పుడుదానికి వ్యతిరిక్తము సలుపుదుమేని సత్యభంగంబు వాటింపదా. చంచలమగు లక్ష్మికాసపడి సత్యము దప్పిమనసగునే. సత్యసమయంబు నేనతిక్రమింపనో శుభోదయకాలంబు ప్రతీక్షించియుండెద.

గీ॥ నిత్యకీర్తి నార్జించు సత్యమెలని
భంగపరచుట ధర్మమే పవనతనయ
పలదు త్వరపడఁ బలవన్న వానిమీరు
కాలమొదవ్రసు నెమ్మదిఁగనుమ మనసీ.

భీముఁడు:—అన్నా! శుభోదయ కాలంబు మనకు లభించుట దుర్లభంబు. అరణ్యవాస క్లేశంబులంబడి బడలికఁ దీరితిమి. అజ్ఞాతవాసదుఃఖంబననుభవించుట కష్టమైన కార్యము. అంతకుఁడు జనులకెల్ల కాలంబాసన్నంబై యుండు. శరీరికి మరణంబు నియతంబు. మరణంబునకు మున్న, వైరంబును సాధింపనివాఁడు మనినఁ బీనుగనినా తాత్పర్యము. అట్టివాని జన్మంబు నిరర్థకంబు. అయ్యో! ధర్మజా! మనముపడిన పరిభవంబులకు ప్రతీకారంబు జేయుసంతవరకు శోకలంబవల్ల నాహృదయంబు మూర్ఖరాగ్నిం బడినవానిం బలె తపింపుచుండును గదా? ఆదురాత్ములయెడ ధర్మము దలచి కారుణ్యము దాల్చి యుండుట ధర్మము గాదు! శత్రుసంహారంబు జేయనివానికి సర్వవిధముల హాని కలుగుననుట శాస్త్రసమ్మతము. అయ్యో! మముఁబోలువారు అజ్ఞాతవాసంబెట్లు లోనర్పఁగలము. ఆ బాలవృద్ధప్రసిద్ధులైన పార్థివసూర్యులైన నిన్నుఁ జూచి యెవరు గుర్తింపరు. సింహాసనాసీనులైన నీ తమ్ములను యెఱుఁగని వారు లోకములో నెవ్వరైనఁ గలరా? మన గూఢవాసంబు మేరువు గూఢవాసంబు నుంబోలె అఘటమానంబు గదా? అట్లైన బ్రతికియున్నంతవరకు వనవాస క్లేశంబు దప్పదుగదా? కావున విజయారంభంబున కిదియవసరంబు దీనం జేసి ధర్మవిరోధంబు లేదు. నా మాటల నాలింపుము.

ధర్మరాజు:—పవనతనయా! సువిచారితంబై సిద్ధిం బొందు కార్యంబు లైనా...

జైయుండు. కావున నెప్పుడైన విచారించతగము. దుర్యోధనాదులు క్రూరులు.
వారినిఁగూడిన కర్ణశకుని భూరిశ్రవాదులు. అజేయవిక్రములు. వారె
ట్లైన యుద్ధంబు కష్టంబు అశ్వత్థామ యుండు. వాని బాహువిక్రమమును
తలచిన నాకు భయమయ్యెడు. భీష్మద్రోణ కృపాదులు అపార దివ్యాస్త్రవి
శారదులు. ఇట్టివారి సంగతి నిట్లున్న దుర్యోధనుని నిర్జించు టెటులు?

(వేదవ్యాసుల ప్రవేశము.)

వేదవ్యా:- ఉ॥ వలదిఁక పుత్రులార వలవంతలు మీకిటు ఫల్గునుఁడు కా
నలఁ దపమాచరించి కరకంఠుని చేఁగను నస్త్రముం
వెలయఁగ నందునక్కతన వీరత వైరుల గెల్చి నీకు ని
శ్చలమగు రాజ్యవైభవము సర్వము నిచ్చును సంతసంబుగాన్.

యమతనయా! భీష్మద్రోణకృపాశ్వత్థామకర్ణులు అమిత భుజసత్వులు.
వారిఁ పోరున వధించుట సాధ్యంబుగాదని నీవు మదింకుండనేల? అధిక
యోగలబ్ధమును అతిరహస్యమును సగు ప్రతిస్మృతియను విద్య కాననంబున
తపంబుఁజేయుచున్న యర్జునునకు నేనుపదేశించినాను. అర్జునుండధిక తపో
వీర్యసంపన్నుఁడై యీశ్వరునిచే పాశుపతాస్త్రంబుఁ బడసి యింద్రయమవ
రుణకుబేరాదులవలన దివ్యాస్త్రంబుల గాంచును. వానిసహాయ్యంబున నీ
శత్రువులనోర్చును. భయపడకుము. ఎట్లైనను యొకవత్సరంబు అజ్ఞాత
వాసంబు సలిపిన ప్రతిజ్ఞ నెఱవేర్పుము. సత్యంబు ధారణినిలుపుము నీకు శుభ
మగుఁగాత. నేఁబోయివచ్చెద.

(వేదవ్యాసుల నిష్క్రమణము.)

ధర్మరాజు:- అనుజా! ఈపరమతపోధనుని సాక్షాత్కారమున నన్ను సంతోష సాగరమున
ముంచెను. నేఁ ధన్యుండనైతిని. ఈసమీపమున నేనుండు కామ్యకవనంబుఁ జేరి
సరస్వతీతీరంబున కాలంబుగడుపుదము రమ్ము. (ద్రౌపదింజూచి) ప్రాణసతీ!
నీవు నడవఁజాలవేని, భీముఁడు నిన్నెత్తుకొనివచ్చును రమ్ము.

ద్రౌపది:— నాథా! నానుండియెవరికే శ్రమయుండవలదు. నే మెల్లగ నడచివచ్చెద

(నిష్క్రమణము.)

ద్వితీయరంగము.

కామ్యవనము.

అర్జునుఁడు-ఋషులిద్దరు.

అర్జునుఁడు:—(తపంబు చేయుచు కూర్చుండియుండును. ఋషులు నిర్వురగపడి వానిఁ జూచుచుందురు.)

జాబాలి.—తపోధనా! చూచితివియా! ఈ పాండవమధ్యముఁడు మనోవాక్కాయ కర్మనియతుండై పరమేశ్వరుని తన చిత్తంబున నిలిపి నిద్రాహార విహారాదులు మాని నిరంతరంబు వాయుభోజనంబు చేయుచు ఘోరతపంబొనరించుచున్నవాఁడు.

కణ్వుఁడు:—జాబాలీ! ఈ భూరిబలుండు అపూర్వతపంబొనరించుటంజేసి తదీయోగ్ర తపఃప్రభావ దహనోద్ధిత ధూమచయంబులు అంబుదాకారములైన నాంతరము గప్పినది. సర్వజీవులకు అపార భయావహమైనదీతపంబు. దీనిని మాన్ప విధమెద్ది?

జాబాలి:—ఆహా! అశ్రుతపూర్వ దృష్టపూర్వంబుగదా యీ తపోధను నిశ్చలభక్తి నిద్రాహారరాహిత్యంబే భూత తతికినైన సాధ్యంబే? గ్రీష్మంబున పంచాగ్నిమధ్యస్థితంబే? వర్షఋతువున జలాంతరానుష్ఠానంబేమి హేమంతంబున హిమనగవాసంబేమి యే ఫలాకాంక్ష కామియై ఈ యిలాధీశుండీవిధంబున తపంబుచే కృశించెడునో? ఆ పార్వతీ పరమేశ్వరుల పాదధ్యానంబుదప్ప నితర భాష యీ ప్రాణినోటరాదుగదా? ఇంద్రునకు యీ ఘోరోదంతంబు తెలియుదయా? తెలిసిన ఆ బిడౌజుండేమి సేయగలండు. రంభోర్వశీ మేనకాద్యప్సరస్సనీకరముగదా అతినియతులగు యతుల అతులిత తపోభంగంబునకు యతనిమూలబలంబు. ఇట్టి ప్రతినిష్టుని యేమి సేయుదురు? మనమిప్పుడా పరమేశ్వరు నరసంజేరి యీ పరమభయావహంబైన ప్రమాదంబు ప్రాణకోటినుండి దప్పింపుమని వేఁడికొని పిలుచుకొని వత్తము.

కణ్వుఁడు:—అటులనే కానిమ్ము. పోవుదమురమ్ము.

(నిష్క్రమణము.)

తృతీయరంగము.

కిరాతార్జునీయము.

అర్జునుఁడు, కిరాతరూపము దాల్చిన యీశ్వరుఁడు పందిరూపము
ధరించిన మూకాసురుఁడు.

(అర్జునుఁడు తపంబాచరించుచు నేకాగ్రచిత్తుఁడై యుండ మూకాసురుఁడు సూకరరూపంబు ధరించి అర్జునుని బాధించుచుండ నర్జునుఁడు కోపమున లేచి [illegible])

అర్జునుఁడు:— ఈ సూకర మేకాగ్రచిత్తతనున్న నన్నుఁ జలింపఁజేసెను. దీనినిపుడే నా బాణంబున నేసి చంపెద. (అనుచు విల్లంది బాణంబు సంధించి వేయుచుండ)

కిరాతకుఁడు:— (ప్రవేశించి) ఓరీ! వేయకు - వేయకు. నాశరవిద్ధమైనది (అనుచుండ అర్జునుండు బాణంబు వేయును. సూకరము చచ్చిపడును)

కిరాత.— చం॥ బాసెను సూకరమ్ము తన ప్రాణము నాశరమై విద్ధమై కదా?

అర్జు:— యేసితి మున్ను సూకరము వేయఁగనీకగునే కిరాతకా?

కిరాత:— వేసరిపల్కెదేల మును వేయఁగ నిక్కమిట్టు చేరెఁగా?

అర్జు. యీ సరణిన్ వచింపఁ బనియేమగుఁ జంపితి మున్నె నేను?

కిరాత.— ఛీ! కిసరబుద్ధి చంపితివె కీడ్వడి చచ్చు మెకంబును కాభలా?

అర్జునుఁడు:— ఓరీ. కిరాతకా! కావరంబున నీవిటు కూయకుము. పరమేశ్వర ధ్యానాయత్త చిత్తుఁడనై నేనుండ యీ పంది నన్నుఁ గుందించి చలింపఁజేసెను. దానికిఁగినిసి నా బాణంబున వేసితి. అది చచ్చెను. కావున ఇది నాసొమ్ము. నీవంటివాఁడు మృగయాకర్మ నిరోధంబు సేయకు.

కిరాతు:— ఊరుని బలె మాటలాడకు.

అర్జునుఁడు - అనుబంధము. కీ.

ఇదిగో మద్భుజావిదిత ధనుర్విముక్త శరవేగమున నిన్ను సరణిన నావాంఛిత నిచ్చెద. (అనుచు కిరాతునిపై బాణంబు వేయును. కిరాతుఁడు చలింప

నిలిచియుండను. పూల జేయును. అదియును వ్యర్థమగును.) (స్వగ) ఎంత యుద్ధము చేసిన అనేకయందు ప్రయుక్తంబులైనసుభాషితంబులుంబోలె నాయపార దుర్భేద్యనారాచంబులు వీనియందు నిష్ఫలంబు లగుచున్నయవి. కిరాతకుడు వేసిన శరములు నిశితదివ్య శిఖపతులయట్లు నాఆయుధములంటి ఛేదనగావించు చున్నయవి. ఇప్పుడ్వర్తింబులైననిహానింబుగాఫ్రన నితడు కిరాతరూప ప్రచ్ఛన్నుడైన యుగాంత్యకాల రుద్రుండైన శంభుడు బోలె నా యక్షయ శరధులు నిష్ఫలము రిత్తములయ్యెను. అయినను నొకకిరాతకునకు నే వెనుదీసిన క్షత్రియజన్మమునకు నవమానము గల్గును. (అనుచు మల్లయుద్ధంబుసలుప కిరాతకుడు అర్జునుని క్రింద బడవేయును. అర్జునుడు మూర్ఛనంది క్రిందబడును.)

కిరాతకుడు:—(స్వగ) ఈ ప్రతిబల గర్వనంజనుండగు అర్జునుడు మూర్ఛనంది క్రిందబడెను. వీనికి నా నిజస్వరూపంబునంది ప్రత్యక్షుండనై వరంబులొసగెద. అనుచు నేపథ్యమునకేగుచున్నాడు.)

[నిజమైన యీశ్వరుడు ప్రత్యక్షుడౌ.]

ఈశ్వరుడు:—అర్జునా! లే లెమ్ము! భయపడకుము.

అర్జునుడు:—[లేచి యీశ్వరునిజూచి]

దండకము.

సురాసురవందితా! కరుణాకరా! పినాకీ,
కరిచర్మాంబరా! పన్నగధరా! తమనిజస్వ,
రూపంబు దెలియక కిరాతకుడవని, మి
ముమారొనర్చిన్న తప్పుమఱవుడు నన్ను
క్షమియింపుడు దేవా! నీదివ్యచరిత్రం
బుబోగడ మనుజునివశమా! గజచర్మాంబరా,
కరుణారసప్రీతి విస్తారిత విలోకనామృతమున,
ననుముంపుము నాచేసినవ్యతిక్రమమ్ముక్షమింపుము.

ఈశ్వరుఁడు:—అర్జునా! అతిమానుషంబైన నీ పరాక్రమమ్మునకు నే మెచ్చితి. పూర్వ
జన్మంబున నీవు నరుఁడను దేవర్షివి. నారాయణసఖుండవు. నరనారాయ
ణులు మీరిరువురు బదరీవనంబున అనేకాయుతవర్షంబులు తపంబు జేసిన
మహావీర్యవంతులు. మీ కతంబున జగంబులు రక్షితంబులగుచున్నయవి.
అర్జునా! దివ్యాస్త్రంబగు పాశుపతంబు నీ యిష్టానుసారంబు నీకు ప్రసా
దించితి. దీనిని యుగాంత్యకాలమునందు ప్రయుక్తంబు జేసిన జగత్సంహా
రంబు జేయును. దీనినుండి యనేకశత సహస్రసంఖ్యల శూలంబులువచ్చును.
ఆశీవిషంబుల సృష్టి అమ్ములుద్భవిల్లు. దీనిచేతని దైత్యదానవ యక్షరా
క్షస పిశాచోరగమ్ములను అధిపులైన భీష్మద్రోణాది వీరులను జయింతు
వు. సహజ కవచ కుండలుండైన కర్ణుని వధియింతువు. ఈ యస్త్రం
బున కసాధ్యంబెద్దియును లేదు. అల్పులయందు ప్రయుక్తంబైన జగత్సంహా
రంబుఁజేయు. అర్జునా! నే బోయి వచ్చెద.

[అనుచు నిష్క్రమించును.]

అర్జునుఁడు:—[స్వగ] ఆహా! కష్టఫలియనునది నాయెడ సార్థకంబయ్యె. ముక్కంటిని
కంటిని. కృతార్థుఁడనైతిని. దివ్యాస్త్రంబు బడసితి. ఇఁక సేనతోల లోకం
బుల జయించినవాఁడనైతిని. అయినను దిక్పాలకులెల్లర కరుణఁబడసి వారి
దివ్యాస్త్రంబుల గొనవలయు. తత్సాధనకై ప్రయత్నించెద.

(ఇంద్రుని ప్రవేశము.)

ఇంద్రుఁడు:— అనుబంధము 4.

అర్జునా! నేనింద్రుఁడను. నీ తండ్రిని. నీ తపోమహిమను మెచ్చి యీశ్వరుఁడు
ప్రత్యక్షుఁడై పాశుపతాస్త్రంబు ప్రసాదించినది కనుఁగొని సంతసించితి.
నందనా! నా యాశయులు నేఁటికి సార్థకంబులయ్యె. తనయా! నినుఁబోలు
పుత్రుఁ జూచిన నిలువఁజాల. కావున నీవు నావెంట అమరావతికివచ్చి కొన్ని
దినంబులు నాసరసనుండి నన్ను సంతోషసాగరంబున ముంచుము.

అర్జునుఁడు:—ఇంద్రా! భవదాజ్ఞోల్లంఘన నేను సమర్థుఁడనా? నీయానతి జవదాటఁగ
లనా! రాజసూయాశ్వమేధ శతంబులజేసిన వారికైనను దుర్లభంబగు నీ రక్షం

ఱు సైన్యసంతతి శ్రణ్యంబు నాకుగలిగినేయని నాచిత్తంబు ముప్పిరి నోలలాడుచున్నయది. మీవెంబడి అగస్త్యము వచ్చెద.

చిత్రసేను:—అట్లయిన యాలస్యంబేల రమ్ము.

(నిష్క్రమము.)

చతుర్థరంగము.

అమరావతి.

ఊర్వశి - ఆస్థానుడు.

ఊర్వశి:— అనుబంధము ౫.

ఆహా! నా మనంబెంత వెనుకకులాగినను నంత హెచ్చుగ ముందరికి నెగురుచున్నయది. కౌతుకము మీరిన గుఱ్ఱమువలె నటించుచున్నయది. ఎంతనే బుద్ధిగఱపినను తనమూర్ఖ్యము మానదు. పాపిష్ఠిదైవమా! అహర్నిశలు నాకీ దురవస్థ తప్పదాయెగా. అయ్యో! త్రిదశ జన్మంబెత్తి నేనేలబుట్టితి. నిశ్రయంబైనను యీ దుఃఖంబు మానెదనన్ననో నిద్రరాకయున్నది. అకట కటా! ఆ సుందరాకారుండు పురూరవుని వంశపువాడు. ఆ పురూరవుని బాసిగ కతిపయ దినంబులు ధారుణిని నే సంసారంబుఁజేసితి. ఈ మోహనాంగుడు వానివంశాంకురముగావున నన్ను నిరాకరించునేమోయని భయమయ్యెడు. ఆ సుందరాకారుండు అమరావతి చేరిననాటినుండి నా మానసదేశంబాక్రమించెను. వానియందంబు పురుషసౌందర్యంబెంతయని ప్రపంచజనులెల్లరు తెలియుటకై ధాత సృజించినరీతి నగుపడెడు.

సీ॥ జిగియడుగులుచూడ చిగురులనగియెడు
నడుముచూడగలేదు పిడికెడైన
మోముచందము చందమామయందము మాన్చు
ననురాగరాగ మాకారమోవి

అనమోహప్పగస్తుదే యనరింపనుంటాగెల్చు

నటించనైల్చు నాగానుడును

ఎకిమి చెప్పులచెన్ను చెలుమజంత్రికి కాంతి

పసలాలతాని భవ్యాయమేను

సీ॥ పనపనంబులు శ్రీనిడువ్వు ప్రయాంశ

పనప మొనరించునపు నౌకనానపాలు

నగుచిగేమున కొంతట్టి తరముపరము

పస్పైకొంపులచాలు పోసప్పపను.

అట్టి సుందరాకారుని వానికి నేను కనంటినా! వానివలన ఆ పన్నెకాంతు వాడింతానేని వాడకాంతుకు వానిపనులు లేవని శాస్త్రములుగూపి వాని సోకించా.

క॥ పలుకలంబుల గ్రంథములు

పలుకుచుఁ బలుకులను లేచి చిత్తముగలతుక

గులుకుచు వాల్పొపులమును

ములుపలు నెఱింగుచ్చి వాంఛితముదమున దేల్తుగా..

ఇటు చేయకున్న నా జన్మంబు వ్యర్థంబు. శ్రీ సాహసమునకు సాటి వేఱొకటి కలదా? దేశంబులు సాధింతురు. రాజ్యంబులు సాధింతురు. వలయు నేని మృగ్గ గములు సాధింతురు. వనితలనిన సామాన్యలా? ఇఁక నా సాహసంబు జూపి ఆ రాకుమారు సుకుమారుని బొంది సుఖపుందెద. వానిఁ కిలుకంబోయిన వాడాసి యికనురాక తపిసెను. కారణమేమియుండును. ఇంద్రుఁడు రూప్పని కైనను వానిని నిలిపియుండునా! అయ్యో! వానిని జూడక నిలువజాలను. ఏవ లోవచ్చిన బాగనుచున్నది. ఎవరును లేరే?

ఉ॥ కన్నులఁగట్టినట్టులగు కాంతుని యాకృతి యెప్డు కాలముగా

విన్ననువొప్ప వాని నుడిపీనుల వింపుగనుండు నెత్తలిగా

క్రోధప్రసవింటిస్త్రీలను గన్నులుకౌంగిటం జేర్చినట్టుగా
వన్నెన జేసిన నెన్నుడు మాన్యుండు మాపుని కేరి నేలునో.

వానినెప్పుడు జూడ కన్నుల గప్పుకొందునో? వానిపరిరంభణా నందవైభవం బనుభవింతునో? ఎప్పుడా సుందరుండు నామనోరథంబు దీర్చి సుఖవారిధిలో నను దేల్చునో? నా ప్రాప్తి యెటులున్నదో తెలియకున్నది.

అ ను బం ధ ము 6.

(అనుచు కూర్చుని చింతించుచుండును.)

అర్జునుడు:—(ప్రవేశించి ఊర్వశింజూచి) తల్లీ! వందనము లాచరించెద.

ఊర్వశి:—(దిగ్గునలేచి) అర్జునా! ఏమి క్రొత్తమర్యాద నేర్చితివి? వందనంబననేమి?

అర్జునుడు:—తల్లీ! పెద్దవారి యాశీర్వాదంబుగోరి చిన్నవారొనరించు నమస్కృతికి వందనంబని పేరు.

ఊర్వశి:—అర్జునా! తల్లినగా నను పిలిచితివే. నాకు నీ తల్లినెటులు?

అర్జునుడు:—అమ్మా! మదీయ వంశకర్తయైన పురూరవునకు బత్నివైన కారణంబునను, బుధపుత్రునకు బరిచర్యలొనర్చుటను నాకు జనని వగుటకు సందియం బేమి?

ఊర్వశి:—సుందరాంగా! వావివరుసలు సంకేతనామకములు. నామసులక్షణములే. అందున యీ లోకంబున వనితలు బహుపురుషుల స్వేచ్ఛలబడి క్రీడింతురు. ఇచ్చటికిదియు నిందితంబైన యాచారంబు. నీవును త్రిదివంబునకు వచ్చినయప్పుడు దివ్యపురుషుండవు గావున నా మనోరథంబు సఫలంబుగా మందారమంజరీ మంజులమకరందపాన, మత్తమధుకర ఝంకారమనోహరస్థలంబులను, హేమశైల కందరంబులను, నితాంతకాంత వికసిత కనకారవింద సమధిక సౌరభ సంవాసిత మహానందకంబులైన మందాకినీతీర మణిమయ వేదికా లయంబులను, చంద్రికా సుందరంబులైన సికతాతలంబులను మరియు నిష్టవిహారస్థానంబుల ననవరత సురతకేళీ సౌఖ్యాంబుధి ననుంగూడి సొక్కు దాపుము.

అర్జు.- ఉ॥ వయసనుభూతమాంగనలపాపిడిఁ జేరినమాత్రవారికిన్
లయమగుబుద్ధిదూరమగు లజ్జవివేకముతప్పుపాడియున్
క్షయమగునీతిశాస్త్రములసంగతి శూన్యమగున్ దలంపగా
భయముమనంబునన్ జొరదుపాతకసంగతి హెచ్చునిచ్చటన్.

(హరి! హరీ! ఎంతటి కర్ణకఠోరంబులగు వాక్యంబులు నా వీనులం జొనిపితివి) (ప్రకాశముగా) తల్లీ! ఇదియేమి విపరీతచర్యలు. జగంబులు పుట్టింపను మనువను కర్తలైన దేవతలకునెట్లు నడచినను నెగ్గులేదు. నేను కర్మభూమిని జనియించిన కర్మిష్ఠుండనైతి. నాకు నిచ్చటి సమాచారంబుచితంబుగాదు. ఇంక నీ విట్టి మాటలం బలుకక నన్నుం బుత్రవాత్సల్యంబునజూచి మన్నింపుము. పాపాయత్తంబైన యిట్టి తుచ్ఛవృత్తులకు నీ బుద్ధి నింపింపకు. నీకు బునః ప్రణామంబొనరించెద.

ఊర్వశి:—అర్జునా! నీబుద్ధి పెడదారిఁబట్టెనా? ఏల మాటిమాటికి తల్లీ తల్లీయని పిలిచెదవు. నేను నీ తల్లినా? ఈ యమరలోక వేశ్యలమైన మాకు మంగళసూత్రము గట్టిన మొగుఁడొకఁడున్నవాఁడా? స్వేచ్ఛా విహారులమని నీకుమాత్రము తెలియదా? ఇంక భూజనుఁడు నీవనికదా యోచించుట? భూలోకంబున యజ్ఞయాగాది క్రతువులంజేసిన తండ్రియును కొడుకును, యీ లోకంబున వావివరుసలు గణింపక మాతో సుఖించుటలేదా? వలదీ యనుమానంబులు. ఈ లోకంబున నప్పుడప్పుడు నారదాదిమునులు నీ యపక్ర విక్రమంబును నముద్రగుణంబులను బొగడుటవిని, భవదీయ సంగమంబునకునై చంద్రికాగమనంబునకు చకోరంబు నిరీక్షించుపగిది కాలకాలము వేచియున్నదానను.

అనుబంధము 7.

సీ॥ పగకాడనీమోము సొగసును గనినంత
పగలను తగులము మిగుల హెచ్చె
మదనునిబాధల నవరుచు బెదరుచు
హృదయముకుదు తెల్ల జెదరెకనుమా.

నిన్ను నేగానకయున్న నాకన్నీరు
మున్నీటఁగాఁబోఁత మోహమువాఁడు
నిదురలోనిచారు వదనముమ్మైన
గననిన్నరీతిగఁ గలను గాంతు

ఆ. వె॥ చలువగాలిసోఁకఁ జిలువకాటుగనగు
పూలశయ్యకేలి కీలయగును
చెలులపలుకులెల్లఁ జెవులకు ములుకులై
తోఁచువిరహ తాపమేచునన్ను.

మోహనాంగా! నిన్నటిరేయి నేనుబాళిచేసోలి తాళజాలక తూలికాలిమి క్రీలి శయ్యపైఁద్రాలిపడిన పలువిధముల బాధలు నీవు గన్నులారఁ గనియుండి నచో నింతగ పయుమాలి నన్ను దూలనాడి పలుకుచుండ లేవు. సుందరాంగా! అంతటియిడుముల నేబడకున్న వ్రీడకుందోడు నీకైన యాడుపుట్టువగు నేను భయంబునీడి లజ్జబోనాడి రతిక్రీడకునిను వేఁడుచుంటినా? కాంతా! సంతత దురంత కంతుసంతాపకుంతాలి తాంతయగు కాంతను నన్నింతగాఁ జింతుపే? ప్రాణపతీ! అబలపై జాలివలదా! మోహనాంగా! ఇఁక యాలస్యంబు సేయక ననురతికేళి దేల్పుము.

అర్జునుఁడు:— అమ్మా! నీవు నాతల్లివి నా వంశకర్తయైన పురూరవుని భార్యవు, కావున నా మాతవు. నీవిట్టి తుచ్ఛసుఖంబులు ననుఁ గోరుట తగవు కాదు.

సీ॥ వినవమ్మ విధుముఖీ విషయానుభవసుఖం
బులుబోలు నెండమావులను నెలమి
నీరజలోచనా నీటిబుగ్గలఁబోలు
నింద్రియ సుఖముల నేలకోర
బోటిరో యైహిక భోగములెన్నగా
నీటివ్రాతలుగావె నిక్కముగను

తోయజాసనయుక్తి దుష్ప్రాపు భవములు

స్వప్నరూపముల్ తథ్యమగునె

సీ. శ్రుతిసిద్ధాన్తసూత్రంబుల నిర్ణయించి

మహాపురాణంబు లెంటిని నీగపలదు

నీతిశాస్త్రప్రశస్తిన నిన్ను గావ

సలమహాపురుషగోష్ఠి సల్ప నడచుచుండె.

లక్ష్మీ! కలిమికి పతకమవన్నె తెచ్చుభంగి పతికి మానము వన్నె తెచ్చును. అమ్మా! కనకమున నిలుకడలేని పదపతికి మానము ఖ్యాతిగదా? మాటకసత్యమా భరణమగురీతి బోటికి మానమాభరణముగదా? మానముపదలిన మానిని యునికి శ్రీలేనిపినమురీతి శోభిల్లదుగదా? శ్రుతిలేని పాటరీతి రంజిల్లదుగదా? అమ్మా! భోగంబులు మనోరథ జాతమాత్రంబులగునుగాని నిత్యంబులుగావు. నీవు నీవిజేసి యుక్తిద్విషయానుభోగంబులు గోరకు. నిను వేడెద.

మోహ:— మోహనాంగా! నీవట్టి వేదాంతోపదేశంబునకు నేవచ్చినదాననుగాను. గ్రంథంబులోని నీతులు క్రోడీకరించి అందరు మెచ్చులాగున నుపన్యసించ వచ్చును. ఆరీతి నటించనలవికాదు. బ్రహ్మాస్త్రవాచ్యుండవగు నీ పీటి ఓగియు టుకు నాకింపు జేసెయుంగును. నీ రంధ్రియగు పురందరునికి వెఱచితో జోలు నీటు లనుమానించెదవు. ఆ భయంబు నీకవలదు. అతినియమ్యుండగు యతీంద్రుని కలసవయను యహల్యాసంగమంబుంజేసిన నీ ఇంద్రు, నీవాని వెలయాలి మనోరంజకుడేశ్చుట్టన్న నినుదండించి ఖండించునా? వలదుభయంబుం కాలహరణంబువలదు. రమ్ము. పోవుదము (అనుచుచెయిబట్టుకొనిపోవును.)

ఆజ్ఞను.—

అనుబంధము 8.

అమ్మా! తల్లీ నీవి నిన్నింతదూరంబు వేడికొంటిని. మాటిమాటికి నీవు వెల యాలివని సనుబలాత్కరించెదవు. నాప్రతిజ్ఞ నీకు తెలియదుగాబోలు. ధర్మ పత్నీ సంగమంబుదప్ప వేరసన్యకాంతా సంగమంబు గోరువాడనుగాను. బృష్ట చిత్తుడగు నను జలింపజేయ నీ సామర్థ్యంబుగాదు. నే బోయివచ్చెద.

ఊర్వశి.— అనుబంధము 9.

అర్జునా! కుసుమశర శరపరంపరాహతురాలనైన నిన్ను జేరితి. నా మనోరథంబీడేర్చ నటుల నిను వలచి వచ్చినదానను. నే నబలను. నీ పరిరంభణ సుఖంబిప్పుడే నందెద (అనుచు కౌగలింపబోవుటకుగాను శరీరము జాపును.)

అర్జునుడు:—ఛీ! మూఢురాలా! నన్నంటకు (అని వెనుకకు బోయును. ఊర్వశి పడును.)

ఊర్వశి:—(పడిలేచి) ఓరీ – పురుషాధమా! వెంటబడివచ్చిన దీనవతియుని పరిత్యజింప నగునా? ఇది పరమోత్తముని ధర్మమా?

ఉ॥ జాలిని మాని మానినుల సాహసవృత్తిని ద్రోయుచుంటివే నే
పళ్ళీవ కాంగసల్ కుసుమకోమలగాత్రలు గాంచె యీగతిన్
జాలిని బోలినట్టి నవపల్లవపాణుల నెచ్చ కొని యీ
లీలల యౌవనాస్యల నలించి రాత్రింసి రె! రట్టు సేసిరే!

ఓరీ! యౌవనాధమా! నా మాటలు వినవుగా? నాకోరిక ఫలింపజేయవుగా? నన్ను రతికేళిని జేర్పవుగా?

అనుబంధము 10.

అర్జునుడు:—అమ్మా! పాపాయత్తమైన కార్యమీ ప్రాణంబున నీ యర్జునుడు నెన్నటికిని జేయడు. ఇదే యడుగులకు నమస్సులు.

ఊర్వశి:—ఏమీ! ఇది పాడియా! ఊర్వశి నీవు ప్రాణంబునం జేయవా? అటులైన ఏగతి మనోరథనై నేఁ బోవచ్చునుగదా?

అర్జునుడు:—తల్లీ! అగత్యముగ బోయిరమ్ము.

ఊర్వశి:—అర్జునా! నీచే నవమానింపఁబడి వచ్చినదారి బట్టుకొని నే మరలిపోవుదునా? నేనంతటి బలహీనురాలనా? ఇదిగో నా శాపబలంబుఁ జూడుము.

కం॥ యువతిని వెలితిగబల్కుచు
నవమానించితివిగాన నర్జుననీవున్

నీవు పుంస్త్వహీనుఁడవై
నటించుచుందుచును బ్రదుకుము ద్యా యెలమిన్.

అర్జునా! నీవు నపుంసకుఁడవై మానహీనత మహిలోకమునియుండుము. నేఁడి గత మనోరథుఁడవై పోయివచ్చుడ.

(అంతను నిష్క్రమించును.)

అర్జునుఁడు:—(ఏడ్చుచు)

సీ॥ పాశుపతాస్త్రంబు బడసి పోయెడునాకు
నింద్రుసద్దంబొచ్చు నేలవచ్చె
వచ్చెనుపోనన్ను వసుధనుండగనీక
త్రిదివంబునకు నేలత్రిప్పి తెచ్చె
తెచ్చెనుబోనేను తెలివిమాలుచుపీఁని
నరసిత్తినటునన్ను నతివజూచె
చూచినమాత్రానసుదతి కామాంధయై
శాపమియ్యగనేల కోపమూని

గీ॥ షండుఁడైననేను శాత్రవాళిని గెల్ల
నాఁడుబోరుటెటుల యవనియందు
నాదువైరికర్ణు నణుచుటనింకెట్టు
అన్నజూడగోరి యరుగుటెటుల.

హా! అయ్యో! ఏమిచేయఁబూని యేఫలంబనుభవించితి. ఏకాదశవర్ష వనవాస క్లేశంబులకోర్చి ఘోరతపంబాచరించి యీశ్వరునిమెప్పించి దివ్యాస్త్రమగు పాశుపదాస్త్రంబుబడసి నపుంసకుండనగు నేను ధారుణినెటుచేరుదు. ధార్తరాష్ట్రులతో నెటుపోరుదు. సూతతనయ సౌబలులకు మోమెట్లుఁజూపుదు. నాయన్నదమ్ములతో నెటుమాటలాడుదు. అయ్యో! ఇంతటి యవమానాగ్ని

గుండె మండుచు తపించుటకంటెను ప్రాయోపవేశంబున ప్రాణంబులు మానుటే మాన్యంబని నాకుందోచెడు. అటుచేసెద (అనుచు నేకాగ్రచిత్తుఁడై కూర్చొనియుండుట.)

ఇంద్రుని ప్రవేశము.

ఇంద్రుఁడు.— అనుబంధము 11.

తనయా! మౌనమూని యిటులేల తపించుచుఁ గూర్చుంటివి? నీ ముఖభావంబుఁ జూడ భూరి వ్యసనసాగరంబున మునిఁగినవానింబోలెఁ దోచుచున్నయది. కారణంబేమి? నీకు నెవరినుండి యే యొగ్గునాటిల్లెను? లెమ్ము (అనుచు లేపును.)

అర్జునుఁడు:— తండ్రీ! అవమానకరంబైనవార్త నేనేమని దెలుపుదు. ఊర్వశి నేఁడు నన్నుఁబిలిపించి రతికేళికి బలాత్కరించెను. నా వంశకర్తయైన పురూరవుని భార్యగావున నా తల్లివియని బల్కి, ఆమెకోర్కె నెఱవేర్ప నిరాకరించితి. దానికిఁగినిసి ఊర్వశి నన్ను నపుంసకుఁడవుగమ్మని శపించెను. ఆ శాపతప్తత గుందుచున్నాఁడను. ఏమి సేయుదు?

ఇంద్రుఁడు:— తనయా! నీతల్లి యూర్వశి నిన్నాశీర్వదించినది. నీ యజ్ఞాతవాసంబున నొకవత్సరంబు ప్రచ్ఛన్నవేషంబు మీకుఁగావలయునుగదా? ఆకాలంబున నీవు నపుంసకుఁడవై స్త్రీరూపంబుధరించి కాలంబుగడుపుము. అజ్ఞాతవాసాంతమున యీ శాపవిమోచనంబు నీకు గలుగునటుల నే వరంబిచ్చితి. కావున సంతోషమున నుండుము. చింతవలదు.

అర్జునుఁడు:— తండ్రీ! నీ పుత్రవాత్సల్యమునకు నే ముదమందితి. నా యన్నదమ్ములనుఁజూచి చాలాకాలమాయెను. అజ్ఞాతవాస కాలంబు చేయుకాలంబు సమీపించెను. కావున తండ్రీ నాకు సెలవిమ్ము. పోయివచ్చెద. నీకు నమస్కరించెద.

ఇంద్రుఁడు:— రాజ్యప్రాప్తిరస్తు! తనయా! నీవు భూలోకమునకుబోయి నీ సోదరులతో గలసికొనుము.

(నిష్క్రమము)

రెండవ రంగము.

అరణ్యము.

(ధర్మజ భీమార్జున నకుల సహదేవులు ధౌమ్యుడు కొందరు బ్రాహ్మణులు.)

ధర్మరాజు:— బ్రాహ్మణోత్తములారా! ఆ దురాత్ముడు దుర్యోధనుడు చేసిన కుటిల విశ్వాసఘాతుకంబులు మీకెల్లరకు తెల్లంబుగాదే. మీరెల్లరు మముగూడి ఆపదల ననుభవించితిరి. ద్వాదశవర్షంబు లాగతించి ముగిసెను. ముందొక సంవత్సరంబజ్ఞాత వాసంబు సలుపవలసియున్నది. ధార్తరాష్ట్రులు మాతప్పులయి వెదకుచుందురు. మము కనిపెట్టి మార్గము కనిపెట్టుచుందురు. మా యునికి వారికి తెలిసిన చాల యెగ్గువాటిల్లు. కావున రహస్యవృత్తిమై చరియించునటుల నను దీవించి మీ పాదారవిందములకు వందనంబు సలిపెద.

ధౌమ్యుడు:— ధర్మజా! నీ కొదవిన దుర్దశలకు నీవు చింతిలవలదు. దేవతలకైనను ధాత వ్రాత దాటశక్యంబే? నిలింపపతి యంతవాడు నిజరాజ్యము నిర్భాగ్యుడై విడువడే? శ్రీహరి వామనాకారమున అదితిగర్భంబున దాగడే? సూర్యుండతి రహస్యంబుగ తనజననియగు ప్రకృతిచక్రంబుగాని దేవకార్యార్థము శైవాలంబు గడపడే? సమయమువచ్చినపుడు వారందరు తమ శత్రుల జయించి ప్రబల సామ్రాజ్యమనుభవింపరే? కావున నీవు పాపావల కోర్చి తగినగాని రిపుల జయించి నీ రాజ్యంబునెల్ల సురక్షితంబుగ ననుభవింపుము.

అర్జునుడు:— అన్నా! ధర్మజా! గతమునకు వగపవలన ప్రయోజనంబేమి. నీదు సత్యవ్రతమునకు మెచ్చి ప్రీతిమై ధర్మదేవత యొసగినట్టి వరంబులంబట్టి అజ్ఞాతవాసము సురక్షితముగ నల్పుదము.

భీముడు:— ధర్మజా! నీ ఆజ్ఞాపాశ నిబద్ధులము కాకయుండినచో పాండవద్వేషులు మనపైకి దర్పటోపంబున కౌరవ్యాంబు ద్రోహిని చీల్చి చెండాడియుండనే? యిప్పుడేమనుకొనిన ఏమి ప్రయోజనము.

అర్జునుడు: అగ్రజా! ఈ కురుదేశంబు చుట్టుపట్ల పాంచాల చేది మత్స్య సాల్వ విదేహ బాహ్లీక దశార్ణ శూరసేన కళింగ మగధ దేశంబులున్నవి. అవియెల్లను సుభిక్షములై నివాసయోగ్యతకలిగి యున్నవి. వానియందు మీకుం బోలినచోట తగినచోటంబున నిలుచుట శ్రేయంబని నాకుందోచెడు.

ధర్మరాజు:—భీమసేనా! మత్స్యదేశపతి సద్గుణవర్తి. సుజనపోషకుడు. అహింసా వ్రతపాలకుడు. మనబంధువు గావున ఆ విరాటుని నగరంబు జేరుట యుక్తంబని నాకుం దోచెను. మనలో నెవ్వడేరీతి యేపనిబూని విరటునిసేవను కాలంబు గడపవలయునో నిర్ధారింపవలసినది అవశ్యకము గావున మీ మీ మానసంబు నన్నన్న తెలుపగ వేడెదము.

అర్జునుడు:—(లేచి అంజలిఘటించి పలుకును)

ఉ॥ శాంతియు దాంతియున్ గలయు జాగపుభోగములున్ బ్రసిద్ధ
నత్యంతప్రభుత్వగౌరవము నార్జవముం గడుమూర్ఖసంబునుం
సంతసపూతచిత్తమును సత్యసమావృతవాక్యనాపముం
సంతతమున్నసిన్ వెటులపైతివొ అక్కటహీనదాస్యమున్.

ధర్మజా త్రిభువనము నఖలీలగా నేలజాలు నీవు పరులసేవ దాస్యవృత్తి నెటు నిర్వహింతువని చింతించెద.

ధర్మరాజు:—అర్జునా! కాలంబువచ్చినప్పుడు కన్నయవస్థ బడకతప్పదు. నేను సన్న్యాసి వేషమూని ఆ రాజన్యుని జేరి అతని యనుగ్రహమునకుం బాత్రుడనై క్రీడ శాస్త్ర జ్యోతిర్విద్యల నాకున్న కౌశలంబు నా చాతుర్యము జూపెద. మరి యొకతరి అతని కౌతూహలమ్ము దీర్పగ జూదవిద్యా పాచికలాటమున నాతనితో క్రీడించుచుండెద. కంకుడను నామధేయంబు ధరించెదను. నీ చెప్పినటుల మత్స్యపతి వర్తనంబు పరికించి బ్రతికించెదను ధర్మశాస్త్రోక్తి నివృత్తుడను గాను. నేనెట్లైనను గూఢవృత్తిని నుండెదను. ఈ భీముడు ఏ పనుల బూని యెటు దాస్యవృత్తి వర్తించి కాలము గడపునో తెలియకున్నది.

చం॥ అతివకు వాహ్నదత్తబుగను యత్తుబజంపినమాళిదెచ్చెడు
కృతియగు నాహిడంబకసరాదుని గూల్చెదు కమ్మునందున
త్యతులబలాఢ్యునా బకజటాసురులన్ వడిబట్టెగాన గర్వం
యుతబలిమైన తమ్ముడిసు వృకోదరుడే విధి నోపు దాస్యమున్?

భీముడు:—అన్నా! ఆ నరేంద్రుని జేర అరసియుంటి మహాపాకశాస్త్రజ్ఞుడనై ...

తిల్లునటుల పాకంబులువండి అతనిమన్ననలందెద. వలలుండను నామధేయంబున కాలంబుగడిపెద. అయ్యో! ఈ అర్జునుండు యెట్టుల గల సేవింప నోర్చునో.

అమరుల నోర్చి ఖాండవమునగ్నికి నాహుతిగా నమర్చి యా
లమున గిరాతరూపమును లీలగ దాల్చిన యీశు గెల్చి సం
ద్రమున వసించు క్రూరులను రాక్షసుల కాలబడ గూల్చినట్టి ఈ
విమలయశుండు ఫల్గునుడు వీరుడు దాస్యము గోర నేర్చునే.

ఇట్టి మహానుభావుండు సూర్యసమ తేజుండు ఇంద్రసమ సామ్రాజ్యుండు రాజాధముల సేవకు నొడంబడు టెట్టుల.

అర్జునుడు:— సోదరులారా! నాకుగాను మీరు చింతింపవలదు. అలనాడేను నిలింప నగరంబున కరిగినయెడ నూర్వశి ననుగోరి విగతమనోరథయై నన్ను నపుంసకునిగా శపించెను. అవ్వార్తవిని యింద్రుండు కరుణించి యాశాపఫలంబు నజ్ఞాతవాస సంవత్సరంబు ననుభవించి తదనంతరంబు శాపవిమోక్షంబు బడయుమని దీవించె. ఆ శాపంబిపుడు నాకుం సహాయ్యకారిగా ఫలించె. కావున నేపేడితనంబు దాల్చి రాజకన్యకలకున్నృత్యము గరపువృత్తి వహించెద. బృహన్నల నామంబు ధరించెద. రాజు నీవెక్కడిదానవని యడిగిన ద్రౌపదికడ సన్నాహ్యంబులందుచుండిన దాననని తెలిపెద. నాకుగాను మీరు చింతింపవలదు. అయ్యో! ఈ సుకుమార కోమలాంగులు చెక్కుగీఱిన పాల్గారు బాలురు నకుల సహదేవులు దాస్యవృత్తి నెటు సహింతురోయని చింతించెద.

ఉ॥ నీతివిచారధీరులు పునీతమనస్కులు కోమలాంగకుల్ కా
యాతతభాగ్యభోగములు నందుచునుండెడువారు వైరులన్
ఘాతశరంబులన్ దునుమజాలిన విక్రమవంతులయ్యు మా
ద్రీతనయుల్ సహింతురెటు దీనత దోపగ దాస్యవృత్తికిన్.

నకులుడు:- చం॥ తెలియదు నేను గుఱ్ఱములు తీరుల నెల్లను కాన యగ్రజా
చెలగెద మత్స్యభూవిభుని చెంతను వింతగ దాస్యవృత్తికిన్

గాలిచెపన శ్వేతిక్షకతగోరుచు చింతిల నేల నాకునై
కలపకు నెమ్మనమ్ము వినుకర్మఫలంబెటు దాటగానగున్.

అన్నలారా! నాకునై మీరు చింతింపవలదు. గుఱ్ఱములకువలయు తెరుంగులెల్ల నే నెరుగుదును. కావున మత్స్యరాజునకు అశ్వరక్షకుడనై నే మెలగెద. దామగ్రంథియను నామంబు వహించెద.

సహదేవుడు:- కం॥ అన్నా పశువులు గాచెద
సన్నుతముగు పనిని నేను సలుపుచు నికటన్
మన్ననఁ బొందెద నన్నా
కన్నడబడఁబడదు నీవు గాంచుమ ప్రీతిన్.

అన్నా! నాకు పశువులయెడ ప్రవీణ్యతగలదు. కావున ఆమత్స్య జనపాలుని యెడ కీలారితనంబు వహించి తంత్రీపాలుండను నామంబు ధరించి కాలంబు గడపెద. నాకుగాను మీరు దుఃఖింపవలదు.

ధర్మరాజు:- (ద్రౌపదిని జేరి) పాంచాలీ (అనుచు తమ్ములం జూచి)

సీ॥ ధవధూమకేతునిజభవ్యవరఫల
మహదాత్మచరితయౌ యతివగావె
ద్రుపదమహారాజుపుత్రి తపసీయవరగాత్రి
కౌంతిగారాముల కోడలయ్యె
చండపరాక్రమోద్దండ వైరులఁజీల్చు
పాండునందనులకు భాగ్యలక్ష్మి
రాజాధిరాజుల రాజీవముఖులచే
దాస్యమందెడుపచి రాజ్యవిభవ
గీ॥ ఎటుల పరగృహ వాసాబ్ధినీదగలదొ
కఠినకాలము ప్రాప్తిల్లె గాదె మనకు

ఏమి ద్రౌపదీభామినీ యెటులనీవు
దీనవృత్తిని నిలుతువో హీనశైలి.

అనుబంధము 12

ద్రౌపది:—ప్రాణనాథులారా! నేను సైరంధ్రి వేషంబుధరించి సుదేష్ణ అంతఃపురంబునకరిగెద. మాలినియను నామంబు వహించి మత్స్యరాజ మహిషి మన సమునకు మక్కువ గలుగునట్లుగ నటించెద. నా పూర్వవృత్తాంతంబు రాణి యడిగినచో నేను ద్రౌపది సత్యభామలకడ దాస్యవృత్తిని నుంటినని వచింతు. నాకై మీరు వంతలనొందవలదు.

ధర్మరాజు:— ధౌమ్యుల జూడుడి.

అనుబంధము 13.

ఆచార్యులవారూ! మీ సంపూర్ణానుగ్రహంబున మేమెట్టులైన నికష్టతమం బయిన అజ్ఞాతవాసంబు నీగతరింప ప్రయత్నించెదము. మన అగ్నిహోత్రం బులన్నిటి తమ ఆశ్రమమున నుంచుకొని రక్షింతురని ప్రార్థించెద. మనవెంట వచ్చిన కొందరు బ్రాహ్మణసమూహంబు చేయుడు. మరికొందరు ద్వారకానగరంబు నకు పనువారు. ఎవ్వరైనను మనవార్తలడిగినచో ద్వైతవనమ్మున పాండవులు తమ్ముఁబాసి యెచటికో వెళ్లిరని తెలుపవలయును.

ధౌమ్యుడు:—పాండుపుత్రులారా! మీ దేహములెల్ల కప్పిపుచ్చుకొని వర్తింపవలయు కాలంబు సంప్రాప్తించెను. కార్యంబుతప్పదు. ధర్మాధర్మ సూక్ష్మంబులెల్లను మీకు కరతలామలకములైనవి. యీ యజ్ఞాతవాసంబు మీకు సురక్షితముగ గడచున టుల దైవముప్రార్థించి ప్రయాణమగుడి.

అనుబంధము 14.

ద్రౌపది:—(కోప సహముతో ధర్మజునిజూచి) నాథా! విరాటనగరంబు అతి సమీపమున నున్నదని పలుకుచు నేటిదాకా నన్ను నడిపించుకొనివచ్చితిరి. నగరు రాదాయె. అలసట బలమాయె. ఈ యరణ్యానిదాటు మార్గంబు తెలియదాయె.

కం॥ వనవాసపువాసాలు ద్రాక్షాచు
సహకులసర్వస్వము ప్రపంచమెసకటాంబుకనే
సహగిరిజాంబను పవనసుతుండును సహగుమ
బనలితిని వడకు నోకని దైనమునరూ.

(అనుచు కూపస్థుడను.)

అనుబంధము 15.

ధర్మరాజు:—(అర్జునునితో) అర్జునా యీ వృక్షమేపై యాయుధంబులను కట్టియున్నవి. మనము విడిచియుండు కీడెల్ల నేడు తీరెను. ఇక మనకు భయము కానరాదు. అన్నదమ్ములము సంహరించి మనము గెలువబడని విరాటపుర సమీపభూమి చేయు నంతవరకు నిర్భయ రాజ్యము ధరియించితిమి.

అర్జునుడు:—ధర్మజా! విరాటనగరంబదిగో దృగ్గోచరమగుచున్నయది. అదిగో ఆ పురి పరిసరప్రదేశముల కౌరవుల ప్రవేశంబులు అనేకంబులు గన్పట్టు చున్నయవి. ఇప్పుడుత్తరకుమారుని నర్తకినై నేనే యుద్ధము చేయించెదను. ఈ రేయి మనమిప్పటినుండి ప్రాతఃకాలంబున మారువేషములు బాపి ఈ పురాంతర సమీపంబు జేరుదము. ఇది మీకు సమ్మతిగదా?

ధర్మజుడు:—సోదరా! మాకెల్లరకు అది సమ్మతమే.

అర్జునుడు:—(ద్రౌపదిని యొప్పగించి వాకిటచనును.)

(నిష్క్రమణము.)

షష్ఠమరంగము,

విరాటనగర సమీప వనభూమి:

పంచపాండవులు, ద్రౌపది.

రాజు:—అర్జునా! మనమీ ఆయుధంబులతోడను ఈ వస్త్రములతోడను పురంబు ప్రవేశించితిమేని జనులకు భయవిస్మయములు గలిగించినవారమగుదుము. నీ గురుమండిత గాండీవము లోకంబున జనులంపరిచితమైనది. భీముని గదావం

డము లోకప్రసిద్ధమైనది. ఇట్టి ఆయుధంబులుబూని మనము పురముజేరితి మేని పాండవులు వీరని జనులెరుగుదురు. మరల మనము పండ్రెండేండ్లు వన వాసంబును నొకయేడజ్ఞాతవాసంబును జేయవలసి వచ్చును. దీనికి సమంజ సమైన యోచన యేదియో నాకు దెలియకయున్నది.

అర్జునుడు:—అన్నా! దీనికైనీవు చింతింపవలదు. శశభశార్దూలాది మృగవ్యాఘ్రములచే నభిగమ్యంబై భీకరంబై ఆ స్మశానంబుచేరువ భూరి శమీవృక్షంబొకటి యున్నది. మనమా శమీవృక్షముంజేరి మన ఆయుధముల నందుంతుము. పరేతనిలయప్రాంతస్థంబిది గావున రక్షోభూత పిశాచ వాసయోగ్యంబై దుర్గంధనిలయంబునై చిత్తక్షోభంబొనరించుచుండు గావున యీ శమీవృక్షంబె వ్వరికినగమ్యంబుగ నుండును. కావున మన శస్త్రాస్త్రములచట నుంచుట మేలని నాకుందోచెడు.

ధర్మరాజు:—అర్జునా! నీ యాలోచన సమంజసముగ నున్నయది. ఇప్పుడే మనమన ఆయుధములగూర్చి మోపుగ గట్టియుంతము. (భీమునిజూచి) పవనసూనా! ఖండనంబున రిపుకాండగర్వ ఖండన ప్రావీణ్యతనుగన్న నీకరమండిత గదాదండ మిటులందిమ్ము.

భీముడు:—(కన్నులెఱ్ఱజేసి ధర్మజునింజూచి తలద్రిప్పి గదాయుధమెత్తి యించుకనిలిపి)

కం॥ అవనీతవైరివ్రాత
పవిగాననుగాలి ప్రాణపవనాహి విగా
భువి వెలయు గదాయుధమా
పవనజుడిటు నిన్నువదలు ప్రాప్తిలభించెన్.

నిఖిలరిపుయోధవర వధాచరణ నిపుణమై నిఖిలరాజన్యగర్వపర్వతపవియై నిఖిల నిశాచర ప్రాణానిలపన్నగమై పవనసూనకర మండిత నిరంతరవరఫలమై నెగడిన గదాయుధమా! యీ భీముడు భీకరవిక్రమగరిష్ఠ భీముడు సోదరునియాజ్ఞా నిగళ నిబద్ధబద్ధుడై బహిఃప్రాణంబుగనుండిన నిన్ను యత్నములేక యొకయేడువరకు నీవియోగానల తప్తుడై కాలము గడుపుచుండును. గదాయుధమా నను మరువకుము. ఆలనాడు జలవిహారాంతరమున నలసటచే వటగృహంబున గాఢనిద్రా

పరవశుడనై పరుండియుండిన నన్ను లతాపాశములచే బంధించి మందరాచలమును
భోగిబంధనమున గట్టిబడద్రోయు చంపింబున నాగాహ్వయంబున బడద్రోసిన
దురాత్ముని దుర్యోధనుని ప్రాణంబుదీయుటకు నెదురుచూచుచు నించుక విశ్ర
మించుకొనుము. మరియు వహ్నిసమానమగు కాలకూటముగల ఫణిదంష్ట్రల
పవమాన సూనుడను నా శరీరమంతయు గరిపించి వానిచె మృతినందదని చిం
తించి విందుకు బిలిచి విషాన్నమిడిన దుర్బుద్ధి దుర్యోధనునకు మరణంబుగల్గ
గించుకాలము తటస్థించు నంతవరకు సహనపు దీర్చుకొనుము. ఆ మాదిరిగా నీశా
చావేశగ్రస్తుడై హస్తినావలినుండి పాండవులను వెడలించి వారణావతంబున
లాక్షాగృహంబున మమునెల్ల నగ్నికి నేకాహుతిగ బలినివ్వ బ్రయత్నించిన
దురాత్ముని కౌరవాధిపుని కంఠకావరమార్చు కాలము వచ్చునంతవరకు సైప
దీర్చుకొనుము. హా! కులాంగనను యీ పతివ్రతను ఈ ద్రుపదరాజ వరపుత్రిని
కొప్పుపట్టి నిండుసభకుఁ దీడ్చి మొరయిడినను సరకుసేయక దంభోక్తుల ఊరువెక్కి
మని గంతసీముగ జోడజూపిన గర్వాగ్రేసరుని కురుకులాధముని తొడలు ఖం
డించి పొడిచేసి పుడమిని గలుపనంతటి సమయము సంభవిల్లునంతవరకు నిట్టూ
ర్పులు విడుచు ఈ చెట్టుపై నిలిచియుండుము. పరస్త్రీని పతివ్రతను యేక
వస్త్రను కామాంధుడై స్పర్శించి రాజసూయాధ్వరంబు నందున భృతస్నానం
బున పవిత్రమైన యీ పురంధ్రీమణి కొప్పువిచ్చి కేశజాలంబులు కేలంబట్టి నిం
డుసభను కష్టపుష్టంబులాడ్చి విగతవస్త్రను జేయ బ్రయత్నించిన ఆ దుష్టాత్మ
కుని దుశ్శాసనుని హృదయంబుచీల్చి తద్రుధిరంబునందీ మానినీమణి వెండ్రుక
లద్దిముడుచు కాలంబు సమీపించునంతవరకీ శమీవృక్షమున విశ్రమించుకొని
యుండుము. ఈ అజ్ఞాతవత్సరంబెట్టులైనను గడచువరకు భీముడు నిను వదలి
యుండినను నహోరాత్రంబులు నీ నామస్మరణ మరవడని తెలియుము. గదా
యుధమా! నీకిదే వందనంబులిడెద నను మరవకుము.

(అనుచు గధాయుధము క్రిందబెట్టును.)

ధర్మజుడు:—(అర్జునింజూచి) అర్జునా! నిఖిలయోధ ప్రాణానిల పన్నగమువాడ్కి రంజిల్లు నీ గాండీవము నిచటనిడుము.

అర్జునుడు:—అగ్రజా! నీ యాజ్ఞాధారకుడను. నీ యానతి శిరసావహించి చేసెద.

(అనుచు గాండీవమెత్తి)

కం॥ స్యందనమున రిపుకాంతకము
చెందా డెపు నిన్ను క్రీడి చేక్వడి వదలుఁగా
గాండీవమా యొకవర్షము
నిండెపునం బాకసేపు నిలువుము యుచటన్.

అఖండవైప్రభాండ గర్వాపహారకమై గాండీవ దోర్దండమున మండితమగు గాండీవమా! యీ నరుఁడు కేవల నరసామాన్యుఁడై యుక్తయోధుఁ నిన్ను వదలును. యత్నము లేక వదలును. కృతఘ్నుఁడు వీఁడని నన్ను దూషింపకు. మున్ను ఖాండవదహనంబునకై యగ్నిదేవుని యావేళంబున వరుణునికరుణచే వరంబు గనిర్వబడిన నిన్ను నే మఱతునా! నీ యవ్యాజ సాహాయ్యంబున గాదె నాఁడా యింద్రునైన సరకుసేయక ఖాండవవనంబు గాల్చితిని. నీ బలగర్వంబున గాదె యుత్తర దిగ్విజయంబున ప్రాగ్జ్యోతిష పురాధీశు గర్వమడంచి బృహంతుని బ రాజును జేసి సేనాబిందుని జయించి పార్వతేయుల నోడించి సింహపురంబు సాధించి అపరిమిత వస్తువాహన జాలంబు గొని తెచ్చితి. నీ యోధుఁగడ కాదె మున్ను పురహరుఁడు కిరాతరూపంబు దాల్చిన నన్నెదిరించ హరుశరములకన్న నరుశరములతీక్ష్ణము హెచ్చను కీర్తిగాంచి పాశుపతాస్త్రంబు వరంబుగ బడసితి. నాకు లోకమెల్ల కాలంబు వ్యాకులము గలిగించు నివాతకవచులను నీ సహాయ్యంబున గాదె జయించి నిలింపాధీశుని కరుణకు పాత్రుఁడనై నిఖిలశర వైభవ్యంబు నేర్చితి. దుర్వినీతుండగు దుర్యోధనుని దారపుత్రాదులతో చిత్రసేనుడను గంధర్వరాజు చెరగొని యాకాశమార్గంబున బోవువేళ నా గంధర్వరాజు గర్వమడంచి దుర్యోధనుని బంధవిముక్తుని జేయించినది నీ సహాయ్య సంపదనుండి కాదె. యిట్టి నీ మహదుపకృతి నే గలనైన మఱతునా? రాత్రింబవళ్లు నిన్ను ధ్యానించుచు నీ నామస్మరణ చేయుచు నొకవత్సరంబు నీ వియోగంబు నైచియుండెద. గాండీవమా! నా వందనంబులంది యీ శమీవృక్షంబున నుండుము. (అనుచు గాండీవము క్రింద బెట్టును.)

ధర్మరాజు:—(నకులసహదేవులం జూచి) సోదరులారా! మీ ఆయుధములెల్లను యిచ్చుండుడు. వీనినెల్లకుదిర్చి శవాకృతిగానొనరించి శేశయుత చర్మంబు దెచ్చి మోపుగాగట్టి అందఱమీవృక్ష పరసకు మోసికొనిరండు.

నకుల సహదేవులు:—వానిని మోసికొని పాండవులెల్లరు శమీవృక్షముచెంతకుంజని శమీవృక్షముసెక్కి మెక్క.

ధర్మరాజు:–ఉ॥ మించినభక్తిఁ ద్రొక్కెడ శమీనగరాజమపుణ్యభూజమా
ప్రాంచితలీలనీ శరశరాసన భారమునీశిరంబుపై
నుంచెద గ్రీడిదప్ప మఱినొక్కరు వేరునుగానిదీనినిన్
గాంచినఁ బ్రేతరూపమునుగన్పడఁజేయుమనిన్ను వేడెదన్

(శమీవృక్షమెక్కి శరశరాసములందుంచి దిగివచ్చును. పశులకాపరులిద్దఱు ప్రవేశింతురు)

యల్లుగాడు:—ఓరీ మల్లా! మనగంగఁడింకెందునులేడు. అల్లదిగో జూడుము. ఎవరో యాఱుగురు చెట్టుక్రింద నిలచినారు. వారెవరుందురు. ఇచట నేలవచ్చి యుందురు?

మల్లుగాడు:—అవునురా! ఏమోచింతించువారిఁబలె నగపడెను. యెల్లుగా! వారిలో నొకఁడు రాక్షసునిబలె నగపడెడు. ఒరె మాదిక్కు వచ్చుచున్నారుచూడుము. మనమిచటనున్నచో నా రాక్షసుఁడువచ్చి మ్రింగిన మనగతియేమి. అయ్యో.

యల్లుగాడు:—మల్లుగా! ఎంతపిరికివాడవురానీవు. అదిగోచూడు ముందువచ్చువాడెంతశాంతమూర్తిగ నగపడెను. మనకేభయములేదు. మనగంగని వెదకికొని పోదము.

(పాండవులుసమీపించి)

ధర్మరాజు:—(పసులకాపరులఁజూచి) ఓరీ! గోపాలకులారా! ఈ ప్రాంత్యంబున మీరిఁక సంవత్సరమువఱకు సంచరింపకుడి. మా వృద్ధమాత చనిపోయినందున మా కులపద్ధతిరీతి నీ జంబివృక్షమున వ్రేలగట్టితిమి. మీరెవరైన యావృక్షము సమీపించితిరేని మీయందు భూతావేశమై మీరు శ్రమపడుదురు.

యల్లుగాడు:—(వడఁకుచు) అయ్యాలారా! ఇఁకముందీ దిక్కుననే మేము సంచరింపము.

మల్లుగాడు:—యల్లుగా! నాకేమో తలతిరుగుచున్నది. దయ్యమిపుడే పట్టినోయేమో? అబ్బా! ఏమరె యల్లుగా! బాగున్నది.

యల్లుగాడు:—మల్లుగా! అటులైన గంగడే గంగలో పోయిననేమి. మనము త్వరలో పురిఁజేరుదము రమ్ము.

(నిష్క్రమింతురు.)

శ్రీ

విరాటపర్వము

కీచకవధ

ద్వితీయాంకము - ప్రథమరంగము.

దుర్యోధనుని సభ.

(దుర్యోధన దుశ్శాసన కర్ణ శకుని అశ్వత్థామ ద్రోణుడు, భీష్ముడు)

దుర్యోధనుడు:— అనుబంధము 15.

సీ॥ నారలుగట్టుచు నారలాహారంబుగా
నుండి కాననలోఁగష్టపడిరి
ఘోరాటవులలోన క్రూరమృగాదుల
బాధ లెవ్వియులేక బ్రతికినారు
గహనాంతరంబులఁ గ్రవ్యాదులకుఁ జిక్కి
దక్కక ప్రాణాన దక్కినారు
శీతవాతాత పవ్రాతము లంటకే
వెలుగుచు జీవన వెలగినారు

గీ॥ నేనొనర్చినకడు బాధలెవ్వియైన
పాండవులపాలి భాగ్యాతి ఫలములగుచు
నెగడుచున్నవి అవి గని నేను
మనగనోప ధాత్రిని నాకెట్టి త్రోవపకట.

తాతా! మిముబోలు మహనీయులు ద్రోణ కృపాశ్వత్థామలంబోలిన విద్యాధనులు కర్ణునిబోలు భుజసత్వ దివ్యాస్త్రనిపుణులు శకునింబోలు మాయావిశార

డులు యుండదు నన్ను గూడియుండియు నాకు అజస్ర వైరులైన పాండవు లు రూపుమాప వశముగాకయున్నది. మా భాగ్యములన్నియు వారిపన్ని వాని హాస్యము చేయుచున్నవి. పండ్రెండువత్సరంబులు ఘోరాటవులలో గ్రుమ్మరుచున్నను వారి భుజసత్వము లేశ తప్పదాయెను. అర్జునుడు యీశ్వరునోర్చి పాశుపతాస్త్రంబు బడసెనని వినినదాదినుండి నా మానసము అగ్నిలోబడి తపించులాగు కాలుచున్నది. ఇప్పుడు అజ్ఞాతవాసంబు నలుపుట సులభసాధ్యంబు. అజ్ఞాతవాస సంవత్సరంబు మీరినతోడనే పాండవులువచ్చి తమపైతృకభాగం బిమ్మని వాదింతురు. వారికిరాజ్యంబివ్వ నేనోపను. దానినుండి ఉభయకులం బులవారికి కలహంబు పెనగును. అందని జయాపజయంబులు దైవాధీనములై యుండును. కావున నెట్టి అనర్థములు సంభవించుటకుముందే అజ్ఞాతవాసంబున నున్నవారిని కనిపెట్టి ప్రతిజ్ఞాభంగమైనందున మరల పండ్రెండువత్సరములు వనవాసం బొనర్చునటుల చేయుట శ్రేయమని నాకుదోచెను.

తాతా! పాండవులు ద్రౌపదియును యెచటనున్నవారోయనుచు తెలిసికొను టకు పంపిన వేగులవారు నేటికి రాకుండిరి. వారి యునికిపట్టు తెలియుదారియేదే యని చింతించుచున్నాను.

(వేగులవారి ప్రవేశము)

వారిలో నొకడు:—మహాప్రభూ! జోహారులొనర్చెద. తమయాజ్ఞను శిరసావహించి రవ్వయుపేక్షయులేక సమస్తదేశంబులు గ్రుమ్మరితిమి. వివిధ ప్రకారంబుల పట్టణంబులు పల్లెలు గిరిగుహలు అరణ్యములు సముద్రతీరములు వెదకి వెదకి వేసరితిమి. వారియునికి తెలియుట దుర్ఘటమయ్యెను.

దుర్యోధనుడు:—ఆహా! యిందరిన్నివిధముల వెదకినను ఆ పాండవులు దొరకరయ్యె గా? సభాసదులారా! ఆ కుంతీనందనులు యెచటనుండునది మీ కెరింగిన తెఱఁగు నూహించి తెలుపుడని నే వేడికొనియెద.

కర్ణుడు:—దుర్యోధనా! ఈ లేనిపోని దేహాలంపటము మానసవ్యాకులము నీకేల? ఆ పాండవాధములు అజ్ఞాతవాసంబు సురక్షితముగ సలిపివచ్చి యేమియును ఘటింతురు? వనవాసక్లేశంబున నిరాహారంబునంబడి వచ్చినారే; భోజనంబున

కు లేక నడిరయుడు మడిసిరో; క్రూరమృగావళినోటఁజిక్కి చనిరో; తెలియక యున్నది. దైవవశంబున యిన్నియాపదలు దప్పించుకొని వచ్చిరిపో వారు రాజ్యము లభించునా? మనమేమి పౌరుషహీనులమా? భీముని గర్వమార్ప నీవు జాలవా. పార్థుని పరిమార్ప నేఁ జాలనా? ధర్మజ నకుల సహదేవుల గిట్టఁ గిట్ట మనదుశ్శాసన సోదరులు చాలరా? కావున నిబలె భూరితేజోనిధివై కౌరవ సమాజాంబుజములను హర్షింపచేయక ఆ నరాధములకై నీవు భీతిల్ల నవేల?

అనుబంధము 17.

అశ్వత్థామ:—(కోపమున లేచి)

చం॥ పలుకకు కర్ణ! కర్జ్జలిక వచ్చెడివాఁడు ధనుంజయుండు, మా
యలసౌగటాల పందెపుజయంబును రీతిజయంబు సాధ్యమే
పొలతిని గోష్ఠి పట్టి సభ బుట్టము వల్చిన భంగినాఁ డముక్
సులభమె? క్రీడి విక్రమము జూడవె మున్న నె ఘోషయాత్రలోన్,

ఓరీ సూతసూనా! నా యెదుట నా నిరర్జ్జల్పములు. నిన్ను తలదన్ను అర్జునుని శస్త్ర నైపుణ్యమునకు నీవాగగలవా? పాంచాలపరిణయంబున పార్థుని నెదిరించి నీవు పరుగిడవా? మన యీ కురుభూషణుని చిత్రసేనుఁడను గంధర్వుఁడు బంధించిన సమయమున నీవు లేవా? ఆ మహానుభావుండు నరుఁడు గదా. దుర్యోధనుని బంధవిముక్తిం జేసి కౌరవకులంబునకుం గలిగిన అపయశంబు దొలిచెను. (దుర్యోధనునిఁ జూచి) దుర్యోధనా? ఈ కులహీనుని మాటలు నమ్మి నీవేపని యుఁ జేయకు.

కం॥ తనకోలది యెదిరికోలదియు
గనక యవాచ్యంబు లాడెఁగర్ణుం డకటా
విననగునే యీమాటలు
కననగునే హీనజనన కలుషాత్మకునిన్.

దుర్యోధనా యిట్టి హీనాధముఁడా యీ నపుని దూషించునది వీఁడు నీ

రొంగిలికూడదిని కండకావరమెక్కి భండనము లేనియపుడు యెవరినీ సరకు సేయక ప్రల్లదములాడుచుండును. భండన సమయమొదవినపుడు కాళ్లకుబుద్ధి చెప్పి పరుగిడును. వీనిమాటలు సరకుసేయక ఆ పాండవులం గనిపెట్టి నీకు దోచిన యుపాయంబు సల్పుము.

కర్ణుఁడు:—(కోపమున లేచి) దుర్యోధనా! ఈ బాపనపశువునకు భండనపుమాటలచ్చిక రావు.

గీ॥ పూరవరునకుతగినట్టి పోరుమాట
ఏల రుచియించు బాపనబాలకునకు
తద్దినంబులు భుజియించి తనరుచుండు
పిండభక్షకులకు నేల భండనమ్ము.

(అశ్వత్థామనుంజూచి) ఓరీ! బ్రాహ్మణ బాలకా! మిమ్ము మన్నన గానక తల తోక తెరుంగక వాగుచుపోతున్నావె సన్మానించి మాటలాడితివి. రమ్ము. నిన్ను సమయించి చిరంజీవి నీవని ఆసమున్నేత్రుండిచ్చిన వరము వ్యర్థపరచెద.

అశ్వత్థామ:— అనుబంధము 18.

ఓరీ! కర్ణా! నీవు కులము తెలియక నోటికివచ్చిన మాటలాడెదవేల? నీ కులాగ్రమైన సారథ్యంబునకు నీవు చాలుదువుగాని భండనంబునకు నీవర్హుండవు గావు. రమ్ము. నిన్నిపుడే వధించి ఆ పరశురామశపథంబు వ్యర్థపరచెద.

దుర్యోధనుఁడు:— అనుబంధము 19.

అశ్వత్థామా! నీకు వందనంబులిడెద. నెమ్మదిగ కూర్చుండుము. (కర్ణునింజూచి) కర్ణా! ఈరీతి మనలో మనము పోరుచుండిన కార్యంబెటు సాధింపనగును. (భీష్మునింజూచి) తాతా! నేనడిగినప్రశ్న వీరివురిపోరులో మునిగిపోయెను. ఆ పాండవులను గనుట దుర్ఘటమైనది. దీనికి సదుపాయంబు నీవు తెలుపుమని నిను వేడెద.

భీష్ము:- సీ॥ చలమేలవలదన్న కులముపాడగునన్న
కలుషవర్తనమెన్ని కలపకన్న

అనఘుల బడి కపట నిరతుల గుఱచుచు
ఇడుముల బాధింప బోరన్న
సత్యసంకల్పులు నిత్యవ్రతము గాక
స్తుత్యతగని మెలగు సుజనులన్న
వినతంత్రి సుతులన్న ఘనసత్కృతి గనుమన్న
మానవారంబంచని మరవకన్న

గీ॥ హితము వినవన్న ధర్మ సమ్మతమిదన్న
అరులు గాకన్న వారు సోదరులు గాని
పాండవద్వేష మెందును బాపుమన్న
పేరుబడినట్టివారల బెంపుమన్న.

దుర్యోధనా! ఆ పాండవులు వృద్ధాప్తదైవబలభవ్యులు. బాహుబలధీబల దైవబలంబులు వారినెన్నటెనక నీకంబు పొందియుండును. బ్రాహ్మణభక్తియు పరహితశక్తియు నిర్మలమతియు సత్యభాషణము సాధుపోషణము సన్మార్గరక్షయు నీ మొదలగు సజ్జనస్తవనీయ సౌజన్యగుణంబులు ధర్మసూనుని బొందియుండునుగావున అతఁడున్న ప్రదేశంబు సుభిక్షమై గోధనములచేనిండి బహుధనధాన్య సంపదనొంది ఆచార్య వ్యవహారశీలమై యుండును. అట్టిదేశమెద్దియోయని యారసి మనవారు వెదకవలయు. అందున ధర్మార్జున నకుల సహదేవులు బాహువీర్యముగలవారైనను శాంతమూర్తులు. భీముఁడన్న ఆతురపాటున వెలికి వచ్చువాఁడు. కావున మన యాస్థానమునకున్న మల్లయోధుఁడగు జీమూతుఁడు దేశంబులు దిరిగి రాజాస్థానంబులఁ జేరి మల్లయుద్ధమునకై బట్టిననెదిరింపవలయు. భీముఁడు దప్ప మనజీమూతుని మల్లయుద్ధమున నోడ్పువాఁడెవ్వఁడును లేఁడు. భీముఁడెంతయుండినను తన దేహబలంబు జూపవలెనని త్వరపడుచుండుగావున జీమూతునితో మల్లయుద్ధంబు సలుపును. దానినిబట్టి పాండవుల యునికిపట్టు మనము తెలియుదము. ఇది కర్తవ్యకార్యంబని నాకుఁదోచెను.

పురోహితనా! నేఁబలికినహితము రోగికి రుచిరాన్నంబు విషమునటుల నీకువిష మయ్యెనుగావున నేనామాటలు పెడచెవిబెట్టి యాదిక్కునకు మోముద్రిప్పి తివి. నేనుభయులకు సమానశాంఘత్యము కలవాఁడైనను నీ నతనుండుకారణం బున నీకు వ్యతిరిక్తముగ నడవఁజాలను. కావున నీ యడుగుప్రశ్నకు నాకుఁదో చినది తెలిపెద వినుము.

పురోహితుఁడు:—ఆహా! నీబుద్ధి అకద్భుతము. నే నిప్పుడేపోయి మునజీమూతుని తిన్నే శకుంతలకుం బంపెద. కన్నా! జీమూతుని త్వరలో నావద్దకు బంపుము.

(నిష్క్రమణము.)

ద్వి తీ య రం గ ము.

వీథి.

వాచస్పత్యాచార్యులు, శుక్రాచార్యులు,
వంటలగురు వెంకట జెట్టిమల్లయ్య.

వాచస్పతి:—(శుక్రాచార్యులఁజూచి) శుక్రాచార్యులు చిన్ననాటినుండి గురుశుశ్రూ షనలిపి నిద్రాహారంబులువదలి కంటిలోవత్తి నిడికొని ధర్మశాస్త్రములన్ని యుఁ తలక్రిందుగఁ జదివితివే? ఇంకనుమాకు తెలియని ధర్మసూక్ష్మము లెన్నియోయున్నవి. మనరాజుగారి ఆస్థానమున నూతనముగ వచ్చిచేరిన కంటుభట్టుబుద్ధి యెంతటిబుద్ధి అయ్యా.

శుక్రాచారి:—అవునయ్యా. అతనిప్రతిభ అశక్యముగ నున్నయది. ఎంతతలగొ ట్టుకొని వెదకినను మనకుదొరకని ధర్మసూక్ష్మాంశముల విధులు అతఁడు కంఠత పలుకుచుండును. ఎన్నఁడెటుల నేర్చెనో యింతటివిద్య నాకగోచర ముగ నున్నది.

వాచస్పతి:—దానమ్మకడుపుగాలా! అతనిబుద్ధి గొటుటైననుండదని. మాకిఁక రాజస న్మానంబు కలుగదని నమ్మినాను. అటుల రాజసన్మానంబు కలుగదేని మన యింటుల కుటుంబయాత్ర నలుపగలము? మనబిడ్డపాప లెటు బ్రదుకుదురు.

శుక్రాచార్యః—అయ్యా! వాచస్పత్యాచార్యులు! ఆ కంఠభట్లు విద్యావంతుండౌ టయేగాక కష్టసంతటి దానశీలుండయ్యా! మనదొరగారు అతనివిద్యకు మెచ్చి యెంతధనంబిచ్చినను ఆ ధనము నంతయు బ్రాహ్మణులకు పంచిపెట్టు చుండును. విప్రులను గౌరవించుచుండును. బ్రాహ్మణుండెంతటి పాలుండైనను వానిపాదములంటి నమస్కరించును.

వాచస్పతిః—అట్లనయ్యా! అతండు సత్రాజనంతటి ధర్మాత్ముడు. నాకుండోచెను. అతనివద్ద మరియొక విద్యయును యాచితిమియా?

శుక్రాచార్యః—ఏమి గూడ చేసితి?

వాచస్పతిః—పంచికరణవిషయములో నతండు ననన్యసామాన్య సామర్థ్యము కలవాండట. మనరాజుగారితో బాటిరేలాపించు గాలక్షేపము చేయుచుందురు.

(గుడు వెంకటపోగయ ప్రవేశము.)

ఏమి గుడువెంకటా! ఏమో చింతలో మునిగినట్లున్నావు? కారణమేమి?

గుడువెంకటః—ఏమని చెప్పుదునండీ! రాజుగారియింట వంటలయధికారము నాకుం దప్పెను. ఎక్కడో దేశాంతరమునుండి యొకండువచ్చినాడు. వానిపేరు వలలుండట. వానికి పాకశాలాధికారము ప్రభువొసంగిరి. నేను మరికొందరు వాని చెప్పినట్లు వాడు చెప్పినమాటలు వినుచు కష్టపడవలెబడియుండవలె నట. వాండా రాక్షసునివలె నున్నవాడు. వానిముఖముం జూచిన నా శరీరమెల్ల గడగడ వణంకుచున్నది. వానిశక్తి యేమిటిని వానినిం గని నవో తెలియదు. ఎంత సామర్థ్యమయా వానిది. కట్టెలు తక్కువయ్యె నని చేతితో పెద్దపెద్దచెట్లు విఱచితెచ్చి పొయ్యిక్రింద బెట్టును. అగ్నిదేవుండుసైతము వానికి భయపడుచుండును. ఎందుకట్టెలుపెట్టి ఎంతకాలమో యూదుకొనిన నూదినను మండనియగ్ని వాండు పచ్చికట్టెలుపెట్టి యుండమని యానతియిచ్చుచు ఊందువేసినతోడనె గడగడవడకి మండును. వాండు వండినవంటను భుజించి మనరాజుగారుమెచ్చి యింది నలపాకమని పొగడి వానికి ధనమొసగుచుందురు. దానినిజూచి నా కడుపులో మంట లేగయును.

(కీచకభట్టు ప్రవేశము.)

నృత్యాచార్యుడు:—ఏమి మల్లయ్యా! ఏమిది. ఊగుచు [illegible]
ఉకె నడచుచున్నావు. కారణమేమి?

చెట్టి మల్లయ్య:—ఆచార్యులవారూ! నేనేమని పల్కుదును. నేను నేడు [illegible] రాజు
రాదుట మిక్కిలి అవమానమాయెను. [illegible]
ప్రవీణుడైన చెట్టియొకడు వచ్చి [illegible] చెట్టియనే [illegible]
నన్ను ఒక స్త్రీతో గెలిచినయెడల బ్రతికినట్లు [illegible] వారియింట [illegible]
మోయుచుందునని రాజుగారికి చెప్పుట [illegible] యువరాజు
గారి మన్ననలందిన చెట్టిసందర్భిని మన్ను తినిపించెను. తుదకు వారంత
[illegible] యతిశయ [illegible] నన్ను గెలిచి [illegible] నా కాలిలో ఓరు
దుగా వేసికొనిన [illegible] పెంకాయను [illegible] పారవైచెను. నే జచ్చిన
లాగున బ్రతికితిని. యువరాజుగారి మోము తెల్లబారెను. ఆ పాపుచెట్టి
మల్లచరిచి తొడలు కొట్టుకొనుచు తనంతటి చెట్టి మత్స్యదేశంబున లే
దని జయపత్రిక యిమ్మని అడుగుచు కేకవేసెను. నూతనముగ వచ్చి
యాస్థానము చేరిన కంకభట్టువారు "ఏపటి సాయంకాలములోనె వచ్చి
వానితో పోరాడు చెట్టి కానకయున్న జయపత్రిక యిప్పించెదమ" ని
మాటయిచ్చినారు.

(నటి ప్రవేశము.)

నటి:—నమస్కారము! ఆచార్యులవారూ.

వాచస్పతి:—శుభశోభనప్రాప్తిరస్తు! ఏమి సైరంధ్రి నీపని చక్కగా జరుగుచున్నదియా?
మనరాజుగారి కొమార్తె పుత్తడికి నటనవిద్య చక్కగా గఱపుచున్నా
వా? మనరాణి నీకు ధనమిచ్చి ఆదరించుచున్నదియా?

నటి:—అయ్యా! నేనేమని పలుకుదును. ఇప్పటినుండి మా నాట్యవిద్యా ప్రవీణయగు
ఒకతె వచ్చి నా స్థానమాక్రమించెను. దాని పేరు బృహన్నలయట. దాని
రూపము మొక్కతీరుగా నున్నయది. అది పురుషరూపము గాని స్త్రీరూపము
గాదు. నటనవిద్యలో ప్రవీణురాలనుటకు సందియము లేదు. అదియిప్పుడు పుత్త
డికి శిక్షించుచున్నయది. ఇంక సుదేష్ణయొద్ద సేవకావృత్తి గైకొనుచున్నానో
యిప్పుడియందు మాలిని యనెడి యొక సైరంధ్రి వచ్చి మనరాజుగారి బావ

యుంచి ఆయన మన్ననలందుచున్నయది. నాకు ముందుదారిం జోపక యున్నది.

శంకరాచారి:—నీకేలచింత! నిందుజనమ్మనమున్నది. పట్టణమెల్ల ధనవంతులగు వయసు కాండ్రున్నారు. ఏదోయొకరీతిగ గాలక్షేపము చేయగలవు. చింతింపకు.

వాచస్పతి:—శంకరాచార్యులలారా! సూర్యాస్తమయమైనది. సంధ్యావందనమునకు తటాకమునకు వెళ్లుదము.

(నిష్క్రమము.)

తృతీయరంగము.

విరటుని సభ.

విరటుండు - కంకభట్లు - వాచస్పత్యాచార్యులు - మంత్రి సుకీర్తి

శెట్టి ప్రతాపుడు - శెట్టి పీకసింగు.

విరటుండు:— అనుబంధము 20.

అయ్యా! కంకభట్లూ! మీరు ధర్మరాజు వద్దనుండి ధర్మసూక్ష్మము లవాదంబులను సమయవినోదంబులను సల్పుచుంటిమని పలికితిరే. ఆ ధర్మ రాజాదులు కౌరవకల్పిత మాయాజూదంబున తమసర్వస్వమునోడి ద్వాదశ వత్సరంబుల వనవాసంబున ఖిన్నులై బడలి యిపుడీ యజ్ఞాతవత్సరంబున నెందుంజేరిరో? ఎటులున్నవారో! భీముండు తనరౌద్రంబెటు దాచెనో? అర్జునుండు తనతేజంబెచట దాచిపెట్టెనో? సుకుమారులగు మాద్రీతనయులు గాసిలి యెన్నియిడుములు గుడుచుచున్నవారో? ఆ పతివ్రతాశిరోమణి ద్రుపదనందన యే దుర్మార్గునిచే నెన్నియవస్థలు బడుచున్నయదో యొకింత గరాకయున్నయది. అయ్యో! ఎంతటి సుచరిత్రులకు నా దురాత్ముండగు దుర్యోధనునుండి యెన్నికష్టము లొనగూడెను!

కంకభట్లు:—మహీపాలా! మానవునకు సుఖదుఃఖములు రెండును సామాన్యానుభవ నీయములని శాస్త్రములలో ఘోషించుచున్నయవి. అయినను తెలివిగల మానవుడు తనబుద్ధిబలిమిచే కష్టములను తగ్గించుకొని సుఖానుభవము నాచ్చించవలసికొన వలెనుగదా. ఇట్టి ధర్మసూక్ష్మములన్ని తెలిసినయు కప

టద్యూతంబున బుద్ధిపూర్వకంబుగ దనసిరినంతయు నోడుటయగాక సరి తమ్ములనోడి పతివ్రతామణిని అగ్నిసాక్షిగఁ బెండ్లియాడినభార్యను ద్యూతముఖంబున నోడెను. అట్టి బుద్ధిహీనుఁడగు ధర్మజానకు నీవేల యింత గుందెదవు?

విరటుఁడు:—కంకభట్టా! విధికృతంబు దుర్వారంబుగదా? దుర్విధిప్రేరితుడై ధర్మజుఁడు దుర్యోధనునితో ద్యూతంబాడ నోడంబడెనుగాని బుద్ధిపూర్వకంబుగ నాడెనా!

కంకభట్టు:—అట్టిసమయములందుగదా మనుజుఁడు తనబుద్ధి వెచ్చించి ఔగాముల నిర్ధరించి కీడుమేల్లు యోచించి పనిసేయవలెను. అటు చేయఁడేని వాఁడు మనుజుఁడెటులగు. పశుసమానుఁడుగాఁడా?

(జెట్టి ప్రతాపుఁడు ప్రవేశము.)

ప్రతా:—(వచ్చి విరటునికి వందనమిడి భుజాస్ఫాలనంబొనరించి) మహీపాల శిఖామణీ! ఈనేలనాల్గుచెఱఁగుల నృపులకొలువుకూటములందుండు జెట్టీలనెల్ల గుట్టడగించితి. ఇపుడు తమకొలువుకూటమునందలి మల్లులనెల్ల నమయించితి. మహీనాథా! నాతోఁబోరాడు జెట్టి తమదేశంబున లేడని నాకొక జయపత్రిక వ్రాసి యిచ్చినచాలు. నాకదియె పదివేలని యెంచి వేఁ ప్రయాణమయ్యెద.

విరటుఁడు:—(కంకభట్టుంజూచి) కంకభట్టూ! ఈ జెట్టిమాట నిజమని నాకుందోఁచెను వీనితోఁ బోరాడువారు మనపురిని లేరు. కావున వీనికి జయపత్రికయిచ్చుట విధాయకమనిఁ దోఁచెను.

కంకభట్టు:—మహీపాలా! ఇంచుక నెమ్మదింపుము. ఇటీవల తమసేవకావృత్తిఁ జేరిన వలలుఁడను పాకశాసనాధికారి వీనితోఁ బోరాడనోపును. ధర్మరాజు సదసి నేనుండునపుడతఁడు జెట్టీలతోఁ బోరాడి వారిని రూపుమాపెను. వాఁడు గజాయుత సత్వసంపన్నుఁడు. కానిఁ బిలిపించితిరేని ఈ జెట్టితోఁ బోరాడనోపునని నా నమ్మిక.

విరటుఁడు:—ఏమీ! వలలుఁడంతటి బలాఢ్యుఁడా అటులైన వానిఁబిలిపించెద.

(ఓరీ భటాయని భటుని పిలుచును.)

భటుఁడు:—చిత్తము మహాప్రభో.

విరటుడు:—ఓరీ! భటా! నీవు వేగమేగి పాకశాలకుం బోయి వలలు నిచటికిం బిలిచి కొనిరమ్ము.

భటుడు:—చిత్తము. (నిష్క్రమించును.)

(వలలుని ప్రవేశము.)

వలలుడు:—మహారాజా! వందనంబులు. ఆస్థానంబునకు నన్నిపుడు పిలిపించిన కారణంబేమి?

విరటుడు:—వలలా! ఈ జెట్టి (వానిని జూపి) ప్రపంచంబునందలి మల్లురం దరిని మల్లబంధంబుల నోడించెనట. నా యాస్థానంబున నుండిన జెట్టిల నెల్లర గర్వమడంచెను. తనకు సమానుడగు మల్లుం డెవండీ భూప్రదేశంబున లేడని జయపత్రిక యిమ్మని యడుగుచున్నవాడు. నీవు మల్లయుద్ధంబు నందారి తేరినవాడవని కంకుభట్టు వచించెను. కావున నిన్ను పిలిపించితిని. నీవీ జెట్టితో మల్లయుద్ధంబు సలుపగలవా?

వలలుడు:—(మౌనము వహించి యుండును.)

కంకుభట్టు:—ఏమి వలలా! అటు సందియించుచు మౌనము వహించితివి? నీ బలంబు రాజ వినోదార్థంబుగ బయల్పఱచుట నింద్యము కాదు.

వలలుడు:—(విరటుని జూచి) మానవనాథా! తమయానతి శిరసావహించి యీ వలలుడు తన యాహారసంబును పౌరుషంబును ఘోరంబుగ ప్రకటించుచు పోరున తన బీరంబు చూపయత్నించును. ననుం జేరి మీకిట్టి జెట్టి యొక్కడో వాని ముందరకి రానిమ్ము. వానినొసటను విధాత వ్రాసిన వ్రాతలోని తుదిపంక్తి నేటితో సమాప్తమగును.

జెట్టి:—(భుజాస్ఫాలన మొనర్చుచు) ఓరీ! రాజుగారి సదన యిచ్ఛాశనములాడుచు నిచ్ఛానుసారముగ కష్టము లేకుండగను భక్ష్యభోజ్యములు తిని కండ పెంచుకొనిన మాత్రమున చిన్నతనంబునుండి మల్లబంధంబులెల్లను గురుముఖముగ నేర్చి గురు ఉపాధ్యాయంబొనర్చి భూరికీర్తిం గాంచిన నన్నెదిరింపంగలవా? ఏలనీకీ వృథాశ్రమ. ధీరమ్మమాని పోరునకు దూరమ్ముగ నుండుము.

వలలుడు:—ఓరీ! ప్రల్లదంబులచే నీ పౌరుషంబు ప్రకటింపకుము. ప్రబలంబగు బలంబు నీకుం గలదేని పొచ్చెపు పలుకులు పలుకక నన్నెదిరి నీ భుజబలము దసము

జాప్యము కాదేని శత్రుసైన్యమ్మును నాశముజేయుడి. 'జీవన్ భద్రాణి పశ్యతి' యనునట్లు బ్రతికియుండుము.

శెట్టి:—(భుజాస్ఫాలన మొనరించి) ఓరీ! మూర్ఖా! నా యెదుట నిలచి భయపడక యి న్నిమాటలాడినవానిని నేనెన్నడును జూడలేదు. మంచిది నీ పొగరునకు తగిన ప్రతి రూపము చూపెద.

(అనుచు మల్లయుద్ధం బొనర్చుచుండ నీయుడు శెట్టి కేకవేసి నాలుగుకాళ్ళతో బడిన గండపెండారము తెంచి పాదమున వేయుట.)

సభాసదులు:—సెబాసు వలలా! సెబాసు వలలా! (అనుచు కేకవేయుదురు శెట్టి లేచి తలవంచుకొని చేతులు నలుపుకొనుచు వెళ్లిపోవును)

విరాటుడు:—వలలా! నీ బలంబునకు నే మెచ్చితి. నాకొక్కనికే గాదు. నా దేశంబు నకే కీర్తి తెచ్చితివి. నిన్నెంతపొగడినను చాలదు. ఇకముందు నీకుఁ గీర్తి యుండినపుడెల్ల నా యాస్థానము నలంకరించుచుండుము. నీకు వలయు నంత ధనంబిచ్చునటుల ధనభాండాగారాధిపతికి నాజ్ఞయిచ్చెద.

(కంకుభట్టుఁ జూచి.)

కంకుభట్టూ! నేడు సుదినము. మనదేశమునకు కీర్తి వచ్చెను. కావున మన యధికారులందరు హాయిగ సుఖము ననుభవింప సెలవొసంగితి. మనము పాకశాలకు బ్రాహ్మణ భోజనము కమ్ము.

(నిష్క్రమణము.)

శ్రీ

విరాటపర్వము.
కీచకవధ.

తృతీయాంకము ప్రథమరంగము.

ఉద్యానవనము.

ఉత్తర - సుధేష్ణ - సఖురిరువురు (కలభాషిణి మధురలాలస) మాలిని - కీచకుడు.

సుధేష్ణ.— అనుబంధము 21.

రగడ

ఉత్తర:— అమ్మకనవే సౌరభమ్ముల నలరునలరులు కొమ్మకొమ్మకు
కలభాషిణి:—నిమ్మలనుగొని పోదమటు దా నిమ్మలకు నికనుమ్మలంపకు
మధురలాస:--బాలనేలను వాలకిటుఁటు బండికొని తినుమావి పంటని
ఉత్తర:—కేలుసాచుచు నందికొమ్మా కీలెఱిఁగిముక్కంటి పంటని
కలభాషి:—గోటఁగిల్లకె క్రొవ్విసివిటు కోమలాంగిరోలేత మరువము
మధురలా:—చాటితెల్పెద వీనినంటవె చానచెల్లును నీదుగరువము
ఉత్తర:—అన్నమిన్నా పొన్నపూవులు నందునేమానిక్కచూడవె
కలభా.—నన్నుతాంగిరొనిన్నునెత్తెదఁ జక్కఁగానవికనుచుఁగోయవె
మధుర.—మేలుమేలిది యెంతతొందరి - మీఁదికొమ్మనుఁ బట్టివెసఁజని
ఉత్తర.—చాలుచాలిఁక వనలుగొను పనిచల్లఁగాఁ గూర్చుండమటఁజని.

సుధేష్ణ:— చెలులారా వనవిహారంబున నలిసితిరి (ఉత్తరంగాంచి) బిడ్డా ఉత్తరా! ఇది వసంతఋతువుకదా? నీ వీణోపాధ్యాయుండీ ఋతువునుగురించి రమేదయిన పాట గఱపియుండినచో దానినిఁబాడుము.

అనుబంధము 22.

ఉ॥ పంచలగొంజనులెత్తె అప్పు మాత్తమాసప్రాశ బృందమందుగాదా
సంజపలించుమందమందయానిల సంగతిఁదూఁగినక్రాఁగి దా
గంజమునాకరంచమిషఁ గొప్పును నక్రమఁప్రతాప కాంతిగా
రంపిలుమాతపత్త్రముపై పమ్యాగరంతకనినోపయంచున్సదా.

సుకేశి:— సఖులారా! కంటిరయా. ఈ వర్ణన మానసంబునకెంత యానందకరంబుగ నున్నది. ఎంతటిమహిమాన్వితంబులీ పుష్పహాసవాసరంబులు పాత్రమాధవ్రత ములు పాలించి నిత్యోత్సవంబులు, కాంతిసరంబులు మత్తభృంగములు పాలించి నిత్యోత్సవంబులు. కంటిరిగా! యీ భృంగీభృంగములు సంతసంబులు!

ఉ॥ మాకరందపుష్ప రేణువుల మానగుపాపుల యంత్రవంబులన్
దాపి చెలంగు సూనరసధార సుమస్తవమెక్కి హాయిగా
భావభవస్త్రపాబులను బాపుచు భృంగము కాంతఁ జేయుచున్
మోహిని నున్న తేనియను ముద్దుల బీల్చుచునుంతనన్నెడన్.

కలభాషిణి:— సుకేశి! దంపతుల ముచ్చటలెంత మనోహరముగ వర్తించినవి. ఇటు చూడుమా! ఈ భృంగీభృంగములు భంగురభోగానుభవంబున నిక్కినీల్గు చున్నవి.

అనుబంధము 23.

తే॥ పద్మపాళిమధూళిమఁబరగఁగ్రోలి
పాళిమధుపాళిసుఖకేళిఁదేలెఁగనుమ

మధుకలాసన:--ఇంతిరసధారాళిధన్యాకి నీసదాళి
నాళియైగాదె సుమపాళినారినేచు.

సుకేశి:—సఖులారా! ఆ సుశీతల సురసాలచ్ఛాయలంగల తావ్రులు తావ్రులచే శోభాయమానమైనవి. మనముచటికేఁజని విశ్రమించుకొందము. మనమ్మాలిని యిందుండుమల్లెలంగొని సరములుగూర్చుకొనివచ్చును.

కలభాషిణి:—సఖులారా! అటులొనర్తుము రండు.

(మాలినిదప్ప మిగతవారు నిష్క్రమింతురు)

మాలిని.—సీ॥ ద్రుపద మహీనాథుదుహితహీనతఁజిక్కి
వనతలములఁబడి వనటఁగుందె
అసమానవిక్రము లసమానులగు పాండు
తనయుల నతిదీన దశకుఁజిక్కె
త్రిజగంబులను మోయు త్రిదశేంద్రునరుని
సోదరికష్టాబ్ధి ద్రుంక్కె నేఁడు
సేవకులై రాజ సీమంతినులఁగల
తరుణికిఁ బ్రాపైతి దాస్యవృత్తి

గీ॥ దైవయోగంబు [illegible] దాటనగునె
[illegible] ప్రాప్త [illegible]
పూర్వజన్మకృత ఫలము [illegible]
ననుభవించెద దుఃఖంబనగునె యకట.

ఆహా! విధికృతంబు దుర్వారంబు. వగచి ప్రయోజనమేమి? దైవమా! రిత్త రాజ వధూమణుల దాస్యమునకు నలవడిన ద్రుపదనందన పరరాజభామినీ పదసేవకు లోబడెనుగదా! రాజసూయాశ్వమేధంబుల నలుదిక్కుల నవలీలగ జయించిన పతులు రాజాశ్రమునింట నిలువవలసినకాలము సంప్రాప్తిల్లెగదా? ఎంతమొత్తించి యేమిప్రయోజనము? ఇంతవరకు గంధంబు దీయుటచే చేతులు నొప్పులెత్తెను. ఇప్పుడు పూలంగొని హారంబు గట్టుమని నన్నేలురాణిగారి యాజ్ఞయయినది. అటులొనరించెద. (అనుచు పుష్పవనంబున నొకమూలన గూర్చుండి పుష్పముల హారంబు గట్టుచుండును.)

అనుబంధము 2౪.

(కీచకుని ప్రవేశము.)

కీచ:— ఓహో! నా సోదరీమణి సుదేష్ణ యీ ప్రక్కన [illegible] వచ్చెను. [illegible] లేదే. లోపలున్నదేమో [illegible]. (అని [illegible] చూడ [illegible] మందిరముననున్న [illegible] జూచి విభ్రమమున [illegible].)

[illegible] బుజకమలంబు [illegible] యోగాక

[illegible] బుపరిహసముఖ [illegible]
కలువలో తెలుపక్షుల [illegible] యేలకుల
[illegible] కొనియమ్ములో [illegible]
పలుకులగునయో మేలిమి [illegible] లో వైడి
కలశములో గాక [illegible]
బంగారుబొమ్మయో [illegible]
. బంగారులతయో శృంగారవతియో
గీ॥ మరులుగల్పించి నరులను [illegible]
మారకీలకరపాశ [illegible]
[illegible] ముంగురులసిరులొ
భామినియొగాక నా భాగ్యనిధియొ.

హా! హా! ఈ సుందరీమణి యువతియయుండును. దీనిని జూచినంత [illegible] [illegible] పము వంటి నా ధైర్యము నీటికంటెను బలచన పల్చనగ దాని ఈ సర్వ రూపంబ బ్రహ్మాదృష్టపూర్వంబని చెనమ్మెద. ఇంద్రియనిగ్రహముగన్న [illegible] [illegible] యెంతటియతి యుక్కుడైన నీ సతిని జూచినక్షణము ననె మనోవ్యాపారమున బ్రవర్తిలినంది యనుని [illegible] బుండి [illegible] [illegible] ఈ జవ్వని యిక్కడనుండేల [illegible] తెలియదు. [illegible] [illegible] [illegible] ముంబ్రవేశింబులెల్ల [illegible]

ఔరా! మానసోల్లాసకరముల నేత్రప్రీతికర సువర్ణ వర్ణముల ఘనస్తనద్వయ విలా-
లోలు! ఇట్టిరూపముగల సింహమధ్యని కనులపండువుగఁజూచి యెటులయూరకుండి
మెచ్చుకొనక తాలిమిపూనగలఁడు? పిచ్చివానివలెనే పలుకరింపక వెనుకకు
పోవుచున్నావా? ఇది యేమికారణమో? నా సోదరి యిచ్చటలేదు. ఈ సుం
దరి నాసన్నిధికేగి పలుకరించెదను.

(అనుచు ముందునకేగిపోయి)

సీమంతినీ! జగదేకమోహినీ! సౌందర్యఖనీ! సరసలావణ్య వాహినీ! నేన్ని
చట రాతిగాఁడనుగాను. సుదేష్ణాసోదరుఁడను. కీచకుఁడను. నీ వెవతెవు?
నను జూచి మోము చాటుకొనియుంటివేల గడగడవడఁకెదవేల? చారునేత్రా!
మౌనముజనదు. మాటలాడుము.

(సైరంధ్రి మౌనముగఁజని మౌనమూనియుండును.)

కీచకుఁడు:— జలజేక్షణా! నేనెంతపల్కరించినను మారుపలుకక మౌనమూనితివేల?

సీ॥ శతపత్రనేత్ర! నీ సితవీక్షణమ్ముల
బొయ్యన నాపైఁ బర్వఁజేయవేల
సితకరానన! నీదు చెలువంపుమోము వె
న్నెలసోగ్గుసిరులను నెఱపవేల
ఘనసారసమగంధ! చిఱునవ్వు తెరవిప్పి
రాణించునవలేమి రాలు నేమొ
ఖండించి రాలతో? యిలజనుల్మిముజూడ
దృష్టితాఁకునటంచు దిగులుపడితె

గీ॥ ఏలమోమటు వంచెదే? యేల నన్ను
గాంచకిటువలె మూఱుదవే? కన్నుగవయు
నేలపల్కవు చిలుకనగవలమి చాటి
చలమునాపైన? నానోముఫలమసు! భామ:

కామాధమా! నీయుదంతంబంతయుం దెలిసి సాహసము దంగ్లుచేయకుము.

సైరంధ్రి:—కీచకా! పెద్దలతోఁ బలుకులేల? అందున నేను సైరంధ్రివృత్తిఁబూని నీ సోదరిసదన పరిచర్యలొనరించుచు హీనదాస్యమున మనుచున్నను. నీ వీ పరియాసలకుత్సాహపించి యిట్టి యనాలాపములు గూర్చుదానను.

కీచకుఁడు:—సైరంధ్రీ! నీయంతటి జగదేకసుందరి యీ హీనదైవము సైరంధ్రీవృత్తి కేల వహించెనా! ఏనాటికి ననహ్యాముగనున్నదియేమి? కనులారఁ జూచి నేనెట్లు లోర్వఁగలను? భామా! ఈ దాస్యము నీకుఁ దగదు. రమ్ము. నా యంతఃపుర స్త్రీరత్నమవై యుండుము. ఈ మలినవస్త్రములు యీ కఠినాపని కర్మ్యంబులు నీయట్టి సుందరీమణికిఁ దగునా? రాజభోగాన్వితవై ప్రసాద దృష్టిచే నన్ను సంభావింపుము. దివ్యనవరత్న ఖచితమణిభూషణముల నిన్ను నలంకరింతును. సౌరభాన్వితమాల్య నిచయంబుల నిన్ను భూషింతును. చందన లేపనాదుల నిను గౌరవింతును. సుందరమందిరంబుల నిన్నుంతును. హంస శయ్యాసనంబుల నిన్ను సుఖింపఁజేయుదును. సుందరీమణీ! దివ్యాలంకారములుమాని మలినవస్త్రములూని యీ దిగంబరినిఁబూని దేహముకృశింపఁ జేసు జవ్వనము దవిఁగాచిన వెన్నెలసామ్యంబొనర్చుట తగునా?

సైరంధ్రి:—నీవంటివాని ధీయుక్తబుద్ధి సమంజసముగాదు. పాపమునిత్రోయాల ప్రమాణంబా నర్చి పరిణయమైన పతుల నేకులు నీకనుండ పరసతిని పేక్షించుట పాపము. కాదా? ఇందుండి నీకుఁగలుగు ఫలమేమి? పరదారనపేక్షించువాడు పాప కూపంబునఁబడి పోఁడా? కీచకా! వలదీ దురాగతబుద్ధి. నిన్ను వేడికొనెద. పొమ్ము.

కీచకుడు:—తరుణీమణీ! లోకనీతివాదములు. ముగుదా! మనసిజబాధల మానసము వ్రయ్యలగుచుండు మగవానియెదుట నా నీకిట్టిమాటలాడఁదగినవి.

మ॥ అనురాగాంబుధి నన్ను ముంచెఁ గదనీయందంబు; వేపచ్చినీ
తనువక్ చెప్పను జేర్చి తేల్పురమణీ! తాపంబు నేనోప; నే
మననీసంగతిఁ దప్పునిశ్చయము భామా: భాగ్యమా! ప్రస్తుమా
ఘనమా! నీవిటులాచరింపఁ ? ననుమా కల్యాణి! నన్నుఁ గావఁగా.

లలనామణీ! లాలనవచనజాలంబుల ననునూరడించి లీలాకేళిని దేల్చుము. మానవతీలలామా! బహుమంత ప్రసన్నదృష్టిననుం జూడుము. జగన్మోహినీ! ఈ జగతినయుఘనాను యోగ్యయగు వగువనినుంజప్ప వేఱెవ్వరును లేరు. ఘన సౌందర్యవయుక్త్యాలిని వగునిన్ను కన్నులారంజూచి యక్కవనజాసనుండైనను సంచలింపక నిలుచునా? విలాసవతీ! నీ తనూవిలాసములం జూచినతతి నుండి సామనవుక్షేను విలాసములకు నుపేక్షూరు చున్నది. రమణీమణీ! అనలంకృతవయ్యును అతికృశవయ్యును మలినచేలా వృతవయ్యును నామదినంతయు నీచ్చి మదనునకప్పగించితివి. ఇంక నూతన కాంచనోజ్వల మణిహారవిభూషితవై, చారుమాలాంచితవై, సౌరభపూరితశీతలచందన చర్చిత చారుగాత్రవై నన్నేలంబూనినచో నా సుఖమెంతని కొనియాడనగును? వనజేక్షణా! సుఖాస్పదమగు యౌవనము ప్రవాహమువంటిది కాదా? చనినవెనుక మరలవచ్చునా? ఇవియన్నియును విచారించి యౌవనాఢ్యుండనగు ననుంగూడి యనుపమభోగభాగ్యవిశేషవై నాసతులలో శిరోమణివై కార్యవిద్యుహాసంబులు సకలకారవతుల బిముంబిననమ్ము నేలెడి యేలికసానివై సుఖముననుండుము. వైశస్త్రి రమ్ము. విళంబమునకు కాలమ్ముకాదిది. ఈసమీపమ్మున నుండెడి యారమ్యోద్యానసుఖకేళిం దేలుదము.

అనుబంధము. ౩౫

సైరంధ్రి:— కీచకా: పాతకికిమోటా దుర్లభంబగునటుల నీకుపాపము పతివ్రతనైన నేను దుర్లభను. నాకు గంధర్వులేవురు పతులుగానున్నారు. వారెల్ల కాలంబు గోప్యంబుగ నుండి నన్ను రక్షింతురు. కావున నన్ను నీవు చెనకకు. ఇట్టి పాపకృత్యమునుండి నీకు చెడుగగును గాని మేలుగాదు.

సీ॥ భామను భంగింపం బాతాళకేతుండు
చెరంబట్టి దుర్గతిం జెందెనన్న
అవనిజబట్టిన యసురాధిపునిగతి
మునిశాప్రపజిచుట పూజ్యమన్న

సతి సమయించి సంతతి పోషణ

పతి శుశ్రూష సంగముం గాంచి బ్రదుకుచున్న

మనుష్యులో మనుజుల్లు మాన్య ధర్మంబు నిగతి

పుత్త్ర పుత్త్రిక సుతాళ్లి పాల్పడన్న

అన్నన సుమహాసుమన్న యీ యఘవిచార

పలుకు విడువలుచు సుమన్న మానితముగ

నీతి నెపముసు గనుచున్న నిన్ను చాల

... బ్రోవ నియమించుచున్న.

ఓచకా! నీవిస్తము నీతిగాని పాపములకు మార్తింప దప్పు మున్నాను నీ ప్రలాపంబులు పలికితివి. ఈ బుద్ధిలేని తనము. నాస్వప్నమానసను వదలుము. నీస్వస్త్రీల యందెల్ల కాలము మనసున్నల్ప సుఖముననుండుము. పరసతిపై ... రుచుంచ తాపత్త్రయ ... గావలదు. సంతోషము వలదు. నీనచలు నీ చెనటు ... లను సురా అత్తీయనసే పరసతులని తెలియుము. నిన్ను నీవేయుప మానగా ... స్వభావము సుఖముని పరదారలకు పరాఙ్ముఖుడవు గమ్ము. గేవానులయందు తనివి చెందక చపలురై పరదారలయందు దుర్వ్యాపారులైన ... ఘోరదుర్గతుల నీ ... గాత్రించు చుశవింతురు. వేదవేదాంగ విదుడైన విప్రుని ... పతివ్రతా ధర్మము సతి విడలదు. కావున నీ వీ కామమోహిత చిత్తమును ... దించుకొని వెడలుము. నేనిచటనుండజాలను.

(లోనుండి మాలినీయను శబ్దము వినవచ్చును)

అదిగో నా పేరనీ సోదరి పిలుచుచున్నది. [అనుచు వెళ్లిపోవును.]

కీచకుడు.—— ఈ కైశైర్ష్యరాలు సుదేష్ణ నా సుఖ కంటకురాలై యామెపంపితిని నేరంబిలువనేల? అయ్యో ఏకడవాదప్పెనుగదా? చేతచిక్కిన నాలి చేయి మించిపోయెను. మదనుని పదను ములుకులచే నాహృదయము చెదరెను. మీరజాలు మావ సుఖంబులు చూడగానులభశి దూరమాయెను.

ఆహా! ఆ పాటలవనంబున జవ్వని మాటమీఁదఁ జంద్రికా న్యాయము సలుపట నాకెటుల సంభటికరమగు నున్నది.

అనుబంధము. 26.

ఇప్పుడు నేనచట నిలుచుట సరికాదు పోయెదను.

ద్వితీయరంగము.

కీచక-సుధేష్ణ.

(కీచకుండు చింతించుచు గూర్చుని యుండును.)

సుధేష్ణ:— సోదరా! కీచకా! ఏమి యీరీతి చింతించుచుఁ గూర్చుంటివి?

కీచక:— అక్కా! ఇప్పుడా యుద్యాన వనమునందుండి చనిన తరుణీమణి యెవతె?

సుధేష్ణ:— సోదరా! నీ వింతకుఁ గారణంబు దెలుపక యా స్త్రీ విషయము విచారించెదవేల?

కీచక:— అక్కా ఆ స్త్రీ విషయంబు నీవు దెలుపక నా చింతకుఁ గారణంబడిగెదవేల?

సుధేష్ణ:— (స్వగతము) వీడేమో స్మరావస్థనకటా జెందియున్నవాఁడు. (ప్రకాశముగ) కీచకా! ఏమి యిటుల మాటలాడెదవు? ఆ స్త్రీ నా దాసి. క్రొత్తగవచ్చి నా దాస్యముసఁ జేరినది.

కీచక:— ఏమీ! సుధేష్ణా. ఆ స్త్రీకి నీవు దాసివియా? ఆ స్త్రీ సౌందర్యంబునకు నీవు దాసివియా?

సుధేష్ణ:— కీచకా! నిజముగ నా తరుణి సైరంధ్రీ వృత్తిఁబూని నా పరిచర్య సేయుచున్నది. దాని మాటలేల? ఇపుడెందుకిచటికి వచ్చితివి?

కీచకుఁడు:— అక్కా! ఆరూపవతి యేకతంబున ఆ యుద్యాన వనంబున నేకాంతంబుగఁ గూర్చుండియుండెను.

సుధేష్ణ:— సోదరా! పూవులఁ గోసి హారంబులు గట్టుటకై యాజ్ఞ యిచ్చియుంటిని. అప్పని సేయుచుండెను.

కీచక:— అక్కా! ఆ జవ్వని నా కంఠంబునఁ బూలహారము వేసి నన్నలంకరింప యత్నించుచున్నదియా! అటులైన నే ధన్యుఁడనైతిని.

సుధేష్ణ:— సోదరా! అవ్యవస్థితచిత్తునింబలె మాటలాడుచున్నావు. ఏమి కారణము?

కీచక:— ఏమి కారణమనవా? స్త్రీ నచ్చటనుండి పిలిపింపవా?

సుధేష్ణ:—పనియుండి పిలిచితిని. ఆజోలినీకేల?

కీచక:—అన్నిజోలులువదలి యా లీలావతికేళిం దేలియాడుటకు.

సుధేష్ణ:—కీచకా! ఇది మతముకాదు. మర్యాదకాదు. ఆబోటి నీచవృత్తినిసుండు దాసి. అట్టిదానినినీవు కన్నెత్తియైనఁ జూడదగునా?

కీచకుఁడు:—అక్కా! అది దాసియైనమాత్రమున దాని సౌందర్యము పోయెనా? వెలగలవజ్రము తిప్పలోబడినదని మనము నిరాకరింతుమా?

సుధేష్ణ:—అంటరానివస్తు వెంతటి చక్కనిదైనను నింద్యముగదా?

కీచకు:—అక్కా! స్త్రీరత్నమంటరాని పదార్థమా?

సుధేష్ణ:—పరస్త్రీయట్టి పదార్థమే సుమీ.

కీచక:—అది స్వస్త్రీయయినయెడల.

సుధేష్ణ:—కీచకా! పరస్త్రీ స్వస్త్రీయెటులగును?

కీచక:—ప్రయత్నమున.

సుధేష్ణ:—పతివ్రతయందుఁ బ్రయత్నము కొనసాగునా?

కీచక:—సామదానప్రయత్నముల లభింపకున్న దండనీతికి దుర్లభమా?

సుధేష్ణ:—అతిపాపమూలముగదా?

కీచకు:—మనోజతాపంబు చల్లార్చుట పాపమెటులగు?

సుధేష్ణ:—సోదరా! నీకిదిబుద్ధికాదు. ఆ సైరంధ్రి పతివ్రతా శిరోమణి. దానికి గంధర్వులేవురు పతులున్నవారు. పతివ్రతను పరిభవింపఁ బ్రయత్నించువాడు పురుషాధముఁడు. నీవానీపక్షాతురుఁడవు. నీకీమతి హితముకాదు.

సీ॥ పరసతిఁగామింప సరసముగాదన్న

ప్రాణముపైవచ్చు పతులువిన్న

అపగతమతియయి యన్యాంగననుగోర

యపమతి యగుననన్న యపకీర్తి
వలదన్న యీకోలఁ దలపకు రాయన్న
వినవన్న హితమిది వీనులార
కలకాల మిలుగాల్చు కొలుపవద్దనినీవు
తల పెట్ట వలదన్న కులము చెడును.

గీ॥ పాడిగాదిది తలపకు పాపమన్న
శీలసంపద లోకైకమౌ కులనన్న
చేటొనర్చనన్న కులమెల్ల చెడుగదన్న
మాటవినవన్న ధూర్తిమానుమన్న.

సోదరా! సకలశాస్త్రంబులు చదివిన నేర్పరివి నీవయ్యును పరసతీసంగమ సుఖాభిలాష మనమున వర్తింపనట్లేల? అట్టి పాతకకృత్యము కట్టెం జనముల వినాశహేతు వగునుకదా? అటు ధర్మహీన కృత్యంబు సకలాపదాస్పదంబుగదా? సురాసురకోటికైనను పరసతీగ్రహణంబు కాలకూటవిష దిగ్ధాన్నంబుగదా? పరసతినిగోరువారు తనకాళ్లకట్టె దానే నుఱిత్రాడు తెచ్చుకొనినవాఁడగునుకదా? కంఠంబుడీయఁదానే కాలపాశంబుగోరిన వాఁడగుకదా!

కీచకుఁడు:—అక్కా! చక్కనిసీ వశ్యమగు మదనశరపాతములకుఁజిక్కి విరహాతాపంబున నిండుప్రాణంబు వదలుటకంటెను తాఁగోరినతరుణినిఁగూడి ప్రాణంబు రక్షించుకొనుట మేలుకాదా? పాపమూలంబిదియని భీతిఁగడపవదవా! ఆ పాపంబీ దేహాంతరంబునఁగదా ప్రాప్తిల్లు. దానికి నేవెఱవను. ఎటులయిన నీవా మానినీమణిని యిపుడు నా సరసకుఁబంపుము.

సుధేష్ణ:—కీచకా! నీకు మతితప్పినది. బుద్ధిలేని మాటలాడకు. నావరకు నీవిట్టి ప్రస్తావమునలుపుట సమంజసముకాదు. దానికిం జేరికగ నీ పాపకృత్యంబున సాహాయ్యపడుమని నన్ను వేఁడుట నీబుద్ధిజాడ్యతను వెలివేయుచున్నయది.

చం॥ బిగ్గలుచు లజ్జవీడి పరభామను కేళికిఁ బిల్వ వచ్చు న
న్నడుగుట యెంతధైర్యమొకొ? యందఱిలోనగు బాటుగాదొ! ఛీ!
వెడలుమయీతలంబువిడి; వేఁడిదయైయిటులాడమాన్యమే?
జడుఁడ; వివేకతన్మని యశంబిలఁ బెంపుమ ధర్మవేదివై.

కీచకా! నీవు బుద్ధిజాడ్యుఁడవు. ఇచటనిలువకుము. వెడలిపొమ్ము.

కీచకుఁడు:—ఏమీ! సుధేష్ణా! ఎంతటి మాటయాడితివి? నిజము. నిజము. నేనుబుద్ధి జాడ్యుఁడేను. అక్కయని నీపై నక్కటికముంచి నీ భర్తకు రాజ్యము స్థిరముగ నిలిపినది నా బుద్ధిజాడ్యతయేను. త్రిగర్తాధీశుఁడగు సుశర్మ నీవలిని చెఱఁబట్టి ప్రాణంబులు తీయువేళ నా ముప్పునప్పించి పరసేనను పాఱఁద్రోలి రాజును రక్షించినది నా బుద్ధిజాడ్యతయేను. సుధేష్ణా! బాగుగ బుద్ధి చెప్పితివి. ఇప్పుడేమాయెను. నా మాటలునీవు వినియెదవా? వినవా? దూరాలోచనపరురాలవై బదులిడుము. నీ భవిష్యద్భావస్సుఖంబు లాలోచింపుము.

సుధేష్ణ:—(చింతాధీనమానసయై యించుకనిలచి) సోదరా! ఇట్టిమాటలచే నా మానసంబు కలంచితివి. నా యత్నము మీఱినది. నీ మాటలిప్పుడు విననేని నాకు సంకటము లనేకములుప్పతిల్లుననుట నిజము. కావుననే యెంతటి నింద్యమయినను నీ మాటవినియెద. నీవిప్పుడు మందిరంబునకు వెడలుము. ఆ మాలినిని మద్యమునకై నీ మందిరంబునకుఁ బంపెద.

కీచకుఁడు:—ఇప్పుడే పంపవలెనుసుమా!

సుధేష్ణ:—పంపెద.

(కీచకుఁడు నిష్క్రమించును.)

తృతీయ రంగము.

సుధేష్ణ—కలభాషిణి - ఉత్తర, మధురలాలస - మాలిని

సుధేష్ణ:— అనుబంధము 27.

(స్వగతము) హా! హా! ఈ దురాత్ముఁడు ఈ దురితవిచార తత్పరుఁడు ఈ కులదూషకుఁడు స్మరకేళికిఁ బరసతినిఁ గోరుటయగాక యట్టిదురితకర్మంబు

నను సాహాయ్యమొనరింపుమని నన్నడిగెను? వానికింతభీతిల్లి నేనియ్యకొంటిని. ఇపుడా పతివ్రతాశిరోమణిని సైరంధ్రిని యెటులా దురాత్మునింటికి పొమ్మని యాజ్ఞయిడుదును? వలదనినఁ గీచకునుండి రాజ్యమున కేవిపత్తు ప్రాప్తిలునో? ఏమియుఁదోచదు. (ఆలోచించి) ఎటులయిన నిప్పని సలుపక తప్పదు.

అ ను బం ధ ము ౩౩.

చం॥ దురితవిచార తత్పరుఁడు దూషితుఁడంగజబాణతప్తుఁడై
పరసతిసంగమంబెదను పాడియటంచని నిచ్చయించె; మీ
దరయకలజ్జమానియకటా; ననుఁగుంబెనకర్త కృత్యముల్
సెరపఁగనానతిచ్చె; నెటునేర్తునుపాతకమాచరింపఁగన్.

(ఆలోచించి) తప్పదు. తప్పదు. నా భర్తరాజ్యస్థైర్యమీ కీచకుని భుజ బలంబుపై నాధారపడినది. వానియాజ్ఞకు మారుసేయఁజాలను. ఇట్టిదోష కృత్యం జేనొనరించినందుకు దైవమునను రక్షించుఁగాత. (ఆలోచించి) కల భాషిణీ! మధురలాలసా! (అనుచు నరచును.)

(ప్రవేశము - కలభాషిణి - మధురలాలస - ఉత్తర - మాలిని.)

కలభాషిణి:—(సుధేష్ణఁజూచి) అమ్మా! సుధేష్ణా! మమ్మేల బిలచితివి! నీ ముఖదీనమ్ము తలఁగినదేల? ఏలచింతించెదవు?

సుధేష్ణ:—అమ్మా! కలభాషిణీ! నేఁడేమో నా దేహమెల్లనొక్కమారే యగ్నిజ్వాలలలో నిలచినలాగు తపించుచున్నది. నాలుకయెండి యంగటికంటుచున్నది. జల మెన్నిమారులు ద్రావినను దప్పియారదు. ఏమిసేయుదు? నా సోదరునింట సౌరభాన్వితమైన సురయున్నదఁట. దానిని ద్రావినఁగాని నా దాహము తీరదు. (మాలినివైపుఁజూచి) మాలినీ! నీవొక బంగరుగిన్నెను దీసికొని కీచకుని మందిరంబునకుఁజని శైత్యమ్ము సురను తెమ్ము! త్వరలోఁ బొమ్ము.

ఉత్తర:—అమ్మా! వణఁకుచు నేఁడోయి తెత్తునా?

సుధేష్ణ:—(కినిసి) ఓసీ! బుద్ధిలేనిదానా! రాచబిడ్డవై యుట్టిపనులకు నీవు పోనగునా!

వలదు. (మాలినింజూచి) మాలినీ! తామసించెదవేల? నేఁబంపుత్రము నీ వెంట
గాఁజాలవు కోఁబోలు. వేగమ్మె వెడలుము.

మాలిని:— అమ్మా! సుదేష్ణా! పరపురుషుల మందిరంబునకు నేనెటుబనుదు?

కలభాషిణి:— మాలినీ! పోయినమాత్రమున నీవాని ముక్కుఁబోవునదేమి?

మధుకలాలస:— పరపురుషుఁడు నిన్నేమిచేయఁగలఁడు. నీ మానసము నిష్కళంకమై
గ నుండినచో నిన్నెవరేమియు సేయరు.

సుదేష్ణ:— సైరంధ్రీ! నేఁదప్పితోఁ జెప్పుచుండ నీవిటు తామసింతువుగదా?

మాలిని:— అమ్మా! నీకు పలువురు దాసీలున్నవారు, వారిలో నెవరినయినను బంప
గూడదా?

సుదేష్ణ:— ఏమీ! దాసీ! నాకుబుద్ధులిడుచు నతిక్రమింపయా? పరులను పంపను. నీవేపో
వలయును.

మాలిని:— అమ్మా! ఆ కీచకుఁడింతకుమున్న నన్నిచటఁగని కామవికారము తలకెక్కి
యెన్నెన్నో యవాచ్యములగు మాటలాడెను.

సుదేష్ణ:— నా సోదరుఁడట్టివాఁడుకాఁడు. అందువలనైన నేఁబంపినపుడు నిన్నతఁడు
నిలుపఁడు. త్వరితమ్ము సురయిచ్చి పంపును. పొమ్ము.

మాలిని:— అమ్మా! నాకేమో యనుమానముగానున్నది.

సుదేష్ణ:— అనుబంధము 29.

మాలినీ! నీవు వెళ్లెదవా? వెళ్లవా? నాయాజ్ఞోల్లంఘన చేసితివని నీవు నా
మందిరంబు వదలి వెడలుము.

మాలిని:— (స్వగ) (కదిసా గ్రహాచారము) అమ్మా! సుదేష్ణా! మీయానతిమీఱ నాకు
వలవియగునే? మీయిష్టానుసారంబు కీచకుని మందిరంబునకేఁగి సురను దెచ్చెద.

సుదేష్ణ:— అటులనే చేయుము. మేమందరము మందిరంబునకు వెళ్లెదము.

(సుదేష్ణ - ఉత్తర - కలభాషిణి - మధుకలాలస)

(నిష్క్రమింతురు.)

మాలిని:— (స్వగతము) హా! హా! ఆ నీచాధముఁడు కీచకుఁడు నాతోనాడిన దుశ్శ్రవ
ణావాక్యములతో నా మనసు వ్యసనాగ్నిబడి తపించుచుండెను. చిక్కుగుపడిన

హా! నా కేశవా! గాఢప్రచండానల దుష్ట సుచేష్ట నర్పిత్తి యనుచిత వ్యాపారం బునకు నియోగించితివే? ఏమి సేయుదు? హరిస్మరణంబు గదా మహాపదలకుఁ బరిహారణంబు. కావున నారాయణారాధనా పరచిత్తనగుచు నాదురాత్ము మందిరంబు జేరెద. సర్వజనుల సుకర్మ దుష్కర్మలకు సాక్షిభూతుఁడవు నుండు కర్మసాక్షి నాకీకష్టసమయంబునఁ దోడ్పడి నా పాతివ్రత్యంబుఁ గాపాడుఁగాత.

సీ॥ అనిదేవా నిన్ను నర్థిసేవల్పితు
భాస్వరు నన్ను భావమునఁ దలఁతో
దినకర నీ సుప్రభాతంబు నొనరింతు
ప్రభాకరా నిన్నుఁ బ్రణుతిఁ జేతు
సప్తాశ్వరథ నిన్ను సంస్తుతి యొనరింతు
లోకహితా నినుఁ గొల్తుఁ బాహి యనుచు
లోకకర్తా నిన్నుఁ దేకువ భజియింతు
పాపహర్తా నీదు రూపమెంతు

గీ॥ దేవ నీ లేని దినము దుర్దినమటంచు
భావమున నెన్ని ప్రణమిల్లి భక్తిఁ గొలుతు
దీనురాలను బ్రోవు మా దీనరక్ష
విశ్వమంగళ జగదీశ విబుధవంద్య!

కర్మసాక్షీ! నిన్ను నమ్మి నేనా దురాత్ముని మందిరంబుఁ జొచ్చెద.

(నిష్క్రమణము.)

చతుర్థరంగము.

కీచకుఁడు - సైరంధ్రి.

కీచకుఁడు.— అనుబంధము 30.

హా! హా! ఆ మగువ వలని తగులు నా చిత్తంబు తల్లడిల్లచినది. ఈ నెవ్వగల కగపడి తలపోతలకుఁ జిక్కి కామవికారములకుం దక్కి దేహంబొక గడియయైన

స్వీకరించుకొను మార్గంబెద్ది? ఆ చంచలాక్షి వామవిలోచనములు వాలుగ సోగల
నేలఁ జేసిచి యాటఁబిరితమ్ముల దిమ్ముసపలంచి వలరాజువాలికఁ తూపులఁ దూలఁ
ద్రోలి క్రొక్కారు మెఱుఁగుల నుక్కడించి నా మానసంబు నాటికొనిరాయెను. నా
హావంబు మోహరాగరసంబున నడఁగులుకొనిరా. మదనవికారంబెంత యడఁచి
కొనినను బయల్పడఁ జొడఁగకొనియెను. అమ్మత్తకాశిని రూపంబు నా చిత్తము
సంతర్పింతిసరిజిగనంటి చిత్రజానిశేళికిఁ బస్తరింపఁజేయుచున్నది. ఆ ముత్తమ
ఫణసవేణి సిగ్గుపెంపుననో నాచిత్తలంబుత్తలపడఁజేయుటకు నోలిన యుల్లంబు
తెల్లంబు సేయదయ్యె అయ్యో! ఆ తనుమధ్య తనతనువు నా తనువునం గప్పికొనిన
నాకది దివ్యామృతసేచనము గాకయుండునా? ఆ తన్వంగి చిఱునవ్వుసవ్వఁచుఁ
దన చెలువంపు ముద్దుపలుకొకటి పలికిన నా చెవులకది రసాయనము గాకయుం
డునా? ఆ కమలనయన మక్కువననఁగి పెనఁగి సొంపుపెంపు లింపారఁ నెక్కలి
కొనిన నా కపూర్వజన్మ సుకృత ఫలముకాకయుండునా? ఆ సైరంధ్రి
యొకమరాక తడసెనేల? ఆ తనుమధ్య వననటులుజూచి చింతిలిసుదేష్ణ దానినినా
సరసకుఁ బనుచుటకు పెనుకడ్డొక్కొయుండునా! ఏమియుఁ దోపకయున్నది.
మనసకడన దోధూయమానమానసుండనయి యీ రీతి యెంతకాలము కాచి
యుండుదును? విరహతాపంబు సైపఁజాల. సైరంధ్రి పోయి యయ్యబ్జాననఁబట్టి
తెచ్చి యనంగతంత్ర విద్యానిపుణత్వ మేర్పడ హృదయానందంబుగఁ బ్రము
దాంబుధిలో నోలలాడెద. పోయెద. ఇది సరికాదు. ఇంతగఁ దత్తరపడితి నేని
కార్యంబు రిత్తపోవును. కార్యంబు రిత్తఁబోయిన వెఱ్ఱిదుమ్ము కష్టముగును.
ఇదితేగిథు. వేచియుండెద.

సైరంధ్రి ప్రవేశము.

సైరంధ్రి:—కీచకా! నీయక్కసుదేష్ణ దప్పిఁగొని మధ్యము తెమ్మని నన్ని ఘటికిఁబంపెను.
దేవి తపించుచున్నది. కొనిరుణి వెసనిమ్ము. చనవలయును.

కీచకుఁడు:—సుందరీమణీ! నీ దేవి దప్పిగొనినదని జాలిఁబూని పలికితివి. అది న్యాయ
మేను. నేను మదనజ్వర తప్తుఁడనై బడలితిని. నీ యధరామృతరసంబు
గ్రోలనిచ్చి నా తృషఁదీర్పన్యాయంబరయవేల? నళినాక్షీ! పలుకుము.
పాడితలఁపుము. మానమానితి వేల? ఇఁకనీకీ సిగ్గు తెరఁబోల మేల? సరసత
నమ్ము. కౌగలిమ్ము.

సైరంధ్రి:—కీచకా! అమ్మదిరాక్షి నాకొరకై మదిరఁ జూచుచుండును. ఆలస్యమయ్యెనేని నాపైనలుఁగును. కావున శైఘ్ర్యమ్మె మదిరఁ బోయింపుము. పోయెద.

కీచకుఁడు:—నలినాననా! ఇతరులచే సుధేష్ణకడకు మదిర నేఁబంపెద. ఆయమ కోపంబు చల్లారును. నీవు నీసౌరభాన్విత మదిరంబు చవిఁజూడుము. నీవదన సరోజాంతరిత సుధారసంబు నన్నుఁ జవిఁజూడనిమ్ము. నాతాపంబారును. వనజముఖ నటనా? నాదేవిగానుండి నాపాలి భాగ్యలక్ష్మివగుమ్ము. అలసటయేల? సరసకుఁ రమ్ము. (అనుచు నంటఁబోవును.)

సైరంధ్రి:—గీ॥ తగదుతగదన్న దాసిపైఁదగులుతగునె?
ఖలుడువలదన్న వన్నెయువాసిచెదును
హితముకాదన్న నీకిది సతినినన్ను
వదలిచనుమన్న నీకివె వందనములు.
(అనుచు చేతులు జోడించును.)

కీచకుఁడు:—గీ॥ మగువభీగువేల తగదిది మమతఁగనుము
వగలసెగలన్ను బొగలిరి వనితసీదు
మొగముజూపుము ముదవార్ధి ముంప రమ్మ
వెలదినీపాదముల నంటి వేఁడికొనెద.

సుందరాంగీ! నినుఁగూడి సుఖమందినచో నాకేహానియైనను కానిమ్ము. నిన్ను వదలఁజాల. వలయునన్న నీ పదములుబట్టికొని బాసచేసెద.

అ ను బ ం ధ ము. 31

సైరంధ్రి:— ఓరీ! నరాధమా! గర్వోన్మత్తుఁడవై కామాయత్తచిత్తుఁడవై కనులుగానక పరకాంతను పలువిధముల వంచాయంధుని కేళికిబలవంత పఱచుట పాప మూలంబని నేఁదెలిపిన హితములు నీకరుచింపవయ్యె. ఇఁక నే నిచటనుండ జనదు. మరిర నీ వెవరి వెంటనైనఁబంపుము. నేనెడలెద. (అనుచు వెళ్లుచుండును.)

కీచకుఁడు:— (అడ్డముగనిలిచి) మదగజగమనా! నాయుత్తరీయంబు స్వాధ్వియను: గంధర్వ

కోపింపఁగూడదు. వెలిపెట్టుట సులభమా? గంధర్వులచేఁ గ్రక్కన పన్నగము
తప్పించుకొని పోవసాధ్యమా? పిడాలముఁ దవ్వక్కన బాలకాదిక ప్రాణం
బునఁబోవునా? వెడగా! ఇట్టిమాటలాడకు. మంచిమాటలచే నా మందిరం
బుఁ జేరి నాపూనికి సుఖమునమను.

సైరంధ్రి:— ఛీ. మూర్ఖా! నీమాటలు వినసింపగాదు. నే వెడలెద. (పోవను ప్రయ
త్నింపఁ గీచకుఁడు చెఱఁగుపట్టును. సైరంధ్రి వానిని గాలితోఁ దన్ను గీచకుఁడు
క్రిందఁబడును. సైరంధ్రి వెళ్లిపోవును.)

కీచకుఁడు:— (లేచి) ఏమి. యీ స్త్రీ సాహసము. ఏమి యీ స్త్రీ సామర్థ్యము!
అద్వితీయభుజసత్త్వుఁడను సింహబలుఁడనని ప్రపంచంబునఁ బ్రసిద్ధికెక్కిన
నన్నీ యబలతనపద తాడనమున ద్రింపఁగొడిపెను. దీని పతులు నిజముగా
గంధర్వులుందురా? ఇది గంధర్వస్త్రీ యయుండునా? దేవతయయినఁ
గానిమ్ము. దానినే వదలఁజాల. అదిమందిరంబునకుఁ బరుగిడుచుండును.
దాని వెనుదవిలిపట్టి తెచ్చెను.

(నిష్క్రమించును.)

పంచమరంగము.

వీథి.

కీచకుఁడు-సైరంధ్రి-సూర్యదూత.

కీచకుఁడు:— (సైరంధ్రి పోవుచుండ కీచకుండు వెంబడించి చెఱఁగుఁబట్టి.)

ఉ॥ చిక్కితి వెందుపోఁగలవు సిగ్గరి; చేరుమనాదు వీడు నీ
వెక్కడఁ జేరిననవ్వదలనేలుము నన్ను ననంగకేళిలో
మక్కువమీర! నిన్గళసి మారుని మిక్కుటమైనయుక్కు నేఁ
జెక్కెద నన్నుఁ గాడనుచుఁ జేరదవెందు? సరోజలోచనా!

సైరంధ్రీ. నా బారిఁదప్పించుకొని జారఁజూచెదవా? నీ వెందు పోఁగలవు?
ఎవరు నిన్ను రక్షింపఁగలరు? ఓసీ. నీ పతులు గంధర్వులన్నవారెంటివో?

వాడుకానిమ్ము. ఇంక నా జాడ దూరముచెప్పెదవా? వాడు నాపనుబత్తెము నకుఁ బడియుండువాఁడు. వెఱ్ఱిగా! యీ చెముఁగులు నీకవలదు. తడయక నా మందిరమునకురమ్ము.

సైరంధ్రి:— హా! హా! కర్మసాక్షిందండించితివి. యిట్టినాదుర్గతిని సహింపఁగా పాంచ వాఁడా కర్మసాక్షి తప్పుమఱచెనొక్కొ.

గీ॥ ధర్మవిధులను దెలిసిన కర్మసాక్షి!
ధర్మహీనుఁడు కీచకు నాపనుబ్రనంటి
పట్టియీడ్చెడు - కానవే? ప్రాణనాథు
లిచ్చి కాపాడవే నన్ను నిదె వినతులు?
(అనుచు సూర్యునకు నమస్కరించును.)

అ ప ర ం గ ము. ౩౬.

కీచకుఁడు:— ఛీ సీ సిగ్గుదానా? మింటనుండియు సూర్యుండు నీవెంటవచ్చునా? చాలు చాలు రమ్ము. (అనుచు నీడ్చుచుండును.)
(వెనుకనుండి సూర్యప్రేరితవాయుసుతుఁడైనన్ని యదృశ్యుఁడగును.)

కీచకుఁడు:— హా! చచ్చితిని. (అని సైరంధ్రి చేయువదలి క్రిందపడును.)

సైరంధ్రి:— (సూర్యునకు నమస్కరించి) హా! హా! ఈ దురితాత్ముని దుష్కృత్యము లెల్ల విరాటరాజునకుఁ జెప్పి విచారింపఁ జేసెద.

(సైరంధ్రి నిష్క్రమణము.)

కీచకుఁడు:— (లేచి- కన్నులు తుడుచుకొనుచు) అయ్యో! ఎవఁడో యెంతటి దెబ్బనా వీపుపైదన్ని యదృశ్యుఁడయెను. వాఁడు నాకగుపడియుండిన వానినప్పుడే పట్టియమపురికిఁ బంపుచుంటినికదా? ఏదీయా సైరంధ్రి! (నలుదిక్కులఁ జూచి) అదిగో. రాజద్వారము దిక్కున పఱుగిడుచున్నది. నేనును వెంబడిపోయి దానింబట్టి తెచ్చెద. ఆలసించితి నేని పనిచెడును.

(నిష్క్రమణము.)

షష్ఠమరంగము.

ఆస్థానము.

విరాటరాజు - కంకభట్టు - వలలుఁడు - మంత్రి - భటుఁడు - సైరంధ్రి - కీచకుఁడు.

విరాట్రాజు:——కంకభట్టూ! మనవలలుఁడు దైవ వరబల సంపన్నుఁడని నాకుఁదోఁచెడు. శతవత్సరంబులుగ వేళ్ళుపారి యూడలుదిగిన ఫలవృక్షమును నిన్నటి దినంబున నితండు తన భుజసత్త్వమున పెఱికి పాఱవైచెనఁట.

కంకుఁడు:——భూపాలా! తమరానతిచ్చినది నిజము. భూరిభుజసత్త్వంబున మనకీచకుఁడు భీముఁడు శల్యుఁడు బలరాముఁడు వీరునలువురు సమానులని లోకప్రసిద్ధి. ఆ నలువురిలోఁ జేరఁదగినవాఁడితఁడని నాకుఁదోఁచెడు.

విరాటుఁడు:——నిజము. అంతటివాఁడితఁడు.

(సైరంధ్రి ప్రవేశము.)

సైరంధ్రి:- మ॥ ధరణీవల్లభ! కీచకాధముఁడయో; ధర్మంబుపోనాడి, స
చ్చరితన్ నన్ను బలాత్కరించునకటా! శాసింపుమా వానినిన్
తరుణిన్ గావుమ దైవసమ్మతముగా ధర్మంబు రక్షింపుమా
దురితాత్ముండ దెవెంబడించెఁగనుమా దోర్దర్పసంరంభుఁడై;

(వలలుఁడు:——కనులెఱ్ఱఁజేసికొని కనుబొమలెగరుచుండ పదఘట్టనచేయుచు నాలుగు దిక్కులఁజూచుచు హావభావంబులొనరించుచు లేచినిలుచును. కంకభట్టువిగని.)

కంకభట్టు:——(వలలునిఁ జూచి కనుసన్నజేసి.)

ఆ॥వె॥ వలదు, వలదు, వలల ఫలపుష్పభరితమై
వెలయువృక్షమిద్ది వలదు గడప
వలయునన్న నీకు కలుగవే కానలో
పాడువడినహీన పాదపములు,

వలలుఁడు:——(తలవంచుకొని కూర్చొనును.)

సైరంధ్రి:—(విరాటునిం జూచి) మత్స్యమహీపాలా! మహారథులైన నాపతులెవ్వరు ధర్మపాశానిబద్ధులై ప్రచ్ఛన్నవేషంబులు ధరించి యేలోకంబున దాగినారో అట్టివారి ప్రియపత్ని నన్నా సూతసూనుఁడు కీచకాధముఁడు కాలితోఁ దన్నునఁగా?

భూపాలా! నీవు ధర్మశాస్త్రములఁ జదివి ఆబలనగు నేనుఁ జేయునదేమి? ప్రజాపాలన సేయఁదగు నీయెదుట నీకంటియెదుట దురాత్ముఁడొకఁడు పరసతిని పరిభవించి బ్రతుకఁజూచుచున్నవాఁడే నేనేమని మొఱలిడుదు? అయ్యో! ఈ నరపతి ఆస్థానములో నొక్కరుఁడైన ధర్మలోపభయంబుఁ జెంది యీ దుష్కర్మాసక్తుఁడైన కీచకుని అధిక్షేపించి పలుకఁడుగా?

కంకభట్టు:—సైరంధ్రీ! నీ తెఱఁగెల్ల యీ జనపాలుఁడును నీ సభవారును నెఱిఁగిరి; పలుమాటలనుండి ఫలమేమి? నీవు సుదేష్ణ సదనమునకుఁ జనుము. నీ పతులు గంధర్వులు కోపంబునకిది తఱిగాదని యూరకుండిరిగాఁబోలు? కాదేని పరాభవమునకు సైచి వారూరకయుందురా? నాథులఁ దూరుట పతివ్రతా ధర్మంబుగాదు. నిండుసభలో నిలిచి కంకచాటి ధిక్కారపుమాటలు పలుకుచు నిలుచుంట సతికి హితము కాదు. కావున నీ విచటనిలువక నీ మందిరంబునకుఁ వెడలుము.

సైరంధ్రి:—(మౌనమూని తలయూఁచుచు నిలిచియుండును.)

కంకభట్టు:—సైరంధ్రీ! కులసతులకుఁ హితమైన గౌరవంబు తొలంగి జారగాని అలుఁబోలె పలుబోకులఁ బోవుచు నర్తకిచాడ్పున విచ్చలవిడి నాట్యంబుఁద్రొక్కుచు సభలో నిలుచుట తగదు. వెడలిపొమ్ము.

సైరంధ్రి:—కంకభట్టా.

కం॥ పతులెవ్వరుందురందునఁ
గితవుండొకఁడయ్యె నృత్యగీతాదులనీ
డితమతి యొకఁడయ్యె నయో
మతిఁగలపిరివారు! వేఱుమతి యేటులబ్బుఁగా.

కంకభట్టా! మత్పతి సైలూషుండ కావ కితవుండును గావున జూదరియాలికి గరువతనంబెక్కడిది. ఇట్టిసభికులకు నా మొఱలెంత విన్నవించిన నేమిప్ర

యోజనము? నన్నా దురాత్ముని యింటికిఁ బంపిన మత్స్యేశ్వరు సకలజనులఁ జని నా వ్యసన సమాచారంబుఁ దెలిపెద. పోయెద.

(సైరంధ్రి నిష్క్రమణము.)

విరాటుఁడు:- సీ॥ కీచకుఁడక్కటా నీచాత్ముఁడగుచు
సంకోచ మాత్మలో నెంచక జనులు
పరసతీగ్రహణంబు దురితంబు గాఁగా
నెన్న దురుతర పాపంబుఁ గలిచేయు
పుణ్యాత్ములను బట్టి భూరికష్టంబులు
పాలుగఁ జేయును బలు పొందుగాను
రాజ్యమెల్లను వాని రారాములను విని
వేసరిల్లినవాఁడ వెఱఁగాన,

గీ॥ వాని భుజబలమున నాదు వాసి నెల్ల
నిలచినది గాన వాని నిబలుకఁ జాల
కాదనుచు దోసమున నాకేమి కంకభట్ట
కష్టమాయెను బ్రతుకుట దుష్టసరస.

కంకభట్టా! ఈ దురాత్ముని కీచకుని దురాగతంబులు వినివిని వీనులలసినవి. వానివిషయంబున నేనేమియు చేయఁజాల. వాని యాజ్ఞాబద్ధుఁడను నేను. వానినుండి నా రాజ్యము స్థిరముగా నిలిచెను. కావున వాఁడే దుష్కృత్యంబు లొనర్చినను నే సహించియున్నవాఁడను. నా యత్నము మీరినది. తాఁ జేయుపని గంధర్వులు చేయుదురు. నేనేల చింతింపవలెను. పోవుదము రమ్ము.

(నిష్క్రమణము.)

శ్రీ

విరాటపర్వము.
కీచకవధ.

తృతీయాంకము - ప్రథమరంగము.

వలలుని వంటశాల.

వలలుఁడు - సైరంధ్రి.

సైరంధ్రి:—(మెల్లన నడుగులిడుచు నలుదిక్కులు జూచుచు పరుండి నిద్రవోవు చున్న వలలునిఁజూచి దూరమునకువచ్చి) ఈ మహాపురుషుఁడు తనమాననీ పరిభవముఁ గన్నులారంగనియును సంతుష్టిగ భుజించి యొడలెఱుఁగక వడి నిద్రించుచున్నవాఁడు? ఏమిసేయుదు. ధ్వనిసేసి లేపఁబూనినచో నిరుగు పొరుగువారు నిద్రలేతురు. దానివలన నాకార్యము చెడును. గావున నే నతనిని సమీపించి మెల్లఁగ నిదురలేపెద.

(అనుచు సమీపించి తనచేలు వలలునిపైనవైచి నిద్రలేపెను.)

వలలుఁడు:—(నిద్రలేచి కన్నులు నులుముకొనుచు నలుదిక్కులఁగని సైరంధ్రినింజూచి) ప్రేయసీ! ఈ నడురేయిని నీవిచటికిరాఁ బనియేమి కలిగెను?

సైరంధ్రి:—ప్రాణనాథా! నీయడుగుప్రశ్న నామనమున కింతలెగల యచ్చెరువు కలిగించుచున్నయది.

వలలుఁడు:—ప్రాణేశ్వరీ! అదియెట్లు?

సైరంధ్రి:—నాథా! నన్నిచటికేల వచ్చితివని యడిగిన కారణంబొకటి నీకు నిద్రవట్టెనే యను కారణమువేఱొకటి.

వలలుఁడు:—నాతీ! ఇందునచ్చెరువునందు సంగతి యేమున్నది?

సైరంధ్రి:—　　ఆనందభైరవి　84.

నాథా! నీ ప్రియపత్ని పరిభవంబు కనులారఁగాంచిన నీకిటులుండఁగనగునా? ప్రాణేశ్వరా! శౌర్యసాహసంబులు కవచమ్ము మాటిఁ నిద్రించిన నీ యశంబు నిలుచునా? నీ ప్రియపాలనగు నన్నా దురాత్ముఁడంటి బ్రదికెనుగదా? ఇదినీ యపయశస్సునకుఁ గారణంబు గాదే? అలనాడా ద్యూతానంతరమున దుశ్శాసనుఁడు నా కొప్పుఁబట్టి యీడ్చెనుగదా! అది నామానసంబు దహించుచున్నయది. ప్రాణనాథా! నిరపరాధినగు నేనుఁ జెప్పి నతిగారాజు [illegible] కొంపతె నాయంతటి యువతులంబడి [illegible] [illegible] [illegible] సేయునప్పుడు పరాత్పరుఁడగు పరమేశ్వరుఁడు నన్నుఁ గట్టి యేటికొనిపోయెను గదా? ఆమాటయిఁకను జల్లారకయున్నది. అయ్యో. ఏమా! నేనేమని తెలుపుదును? ఆపాపాత్ముఁడు కీచకుఁడు నను జూచినప్పుడంతయుఁ దనభార్యగాఁ దలఁచి నన్ను బలాత్కరించుచుండెను. కాదనిన నన్నుఁ గాలితోఁ దన్నెను. అకటకటా! నాప్రాప్తి యింతయెనిగదా ప్రాణనాథా! ప్రతాపవంతులగు పతులైదుగు ప్రపంచంబున బ్రతికియుండఁగ నే నాకింతటి దుఃఖంబు ప్రాప్తిల్లె. పూర్వజన్మంబున నేనెన్ని పాపంబు లొనర్చియుంటినో యవియన్నియు నొక్కమై యీ సమయంబున నన్నిట్టి బాధించుచున్నయవి. నాథా! నా చేతులంటి చూడుము. ఎన్ని కాయలు కాచినవో? ఆ సుదేష్ణకుఁగాను పలుమారులు చందనము దీసి నా చేతులు కాయలుకాచినవి.

వలలుఁడు.—నాతీ! నా సరసఁజేరి నీవేల యీవిధమున బరితపించుచున్నావు? నే నొక్కఁడనా నీ భర్త. మిగతవారెవరును లేరా?

సైరంధ్రి:—నాథా! నా మానము రక్షించువారెవరును లేరు. ధర్మజుఁడు బ్రాహ్మణుండై శాంతిగుణము వహించి ధన్యుఁడయ్యెను. అర్జునుఁడు పేడివాఁడై ఆడుగినాడు. నకులసహదేవులు పసులగాపరులై పరితపించుచున్నవారు నేనేమి సేయుదు? నినుదప్ప నా మొఱ మరియొకరికి తెలుపుదునా?

వలలుఁడు:— నాతీ. సన్నీరీతి పలుకఁదగుల ప్రేరేపకు. వంటలవాడనై పరితపించు నే నేమి సేయఁగలను.

ద్రౌపది:— సీ॥ పూడిపోయెనె నీదు భుజదర్పసారంబు
ఒకవైరి! వంటలవానియందు
పాడుపోయెనె నీదు పటుపరాక్రమమెల్ల
వనవాసఖిన్న సంభవనతనయ
వీడిపోయెనె నీదు విక్రమక్రమమెల్ల
కిమ్మీరహంతకా పద్మువషిత్రె
వాడిపోయెనె నీదు పన్నెవాసియునెల్ల
నెటుజటౌసుపచ్ఛ్రియే చిత్రె
గీ॥ కీడుపడిపోయెనె నీదు కీర్తిరమణ
కాడుపడిపోయెనే శౌర్యకాంతి నీకు
ఎటులనీకాంత పరిభవమెల్లజూచి
నిద్రపట్టెనునీకెంత భద్రముగను.

అనుబంధము ౩౪.

భీమా! యిట్టికాలంబున నీవు ననురక్షింపవేని నేమనియుండజాల.

వలలుండు:— ప్రాణప్రియా! నీమాటలు నాదుఃఖాగ్నికి నింధనములైనవి. అయ్యో! చిగురుటాకులంబోలు నీకేలు కాయలుగాచినది చూచియున్నట్టి దుస్థితినుండి నిన్ను దప్పింపని యీ భీముని భుజబలము వ్యర్థము. ప్రాణేశ్వరీ! ఆ దుర్గర్వి, ఆ దురాత్ముండు కీచకుండు నీకొనరించిన దురాగతంబు సైరింపక యపుడే వానింబట్టి నేలంబడవైచి చంపవలెనని లేచితి. ధర్మరాజు నన్జూచి కనుసన్నచే నివారించెను. యత్నములేక నిలచితి. అయ్యో! నేనటు సైరింపక విజృంభించి యుండినచో సమయభంగంబు కలుగుచుండెను. తత్కారణంబున దుర్యోధన దుశ్శాసనాది దుష్టచతుష్టయంబులకు దుర్మరణంబు గల్పించి పదమూడు సంవత్సరంబులుగ హృదయంబున నాటిన బాణము దీసివైచుట నిలిచిపోవుచుండెడు. భామినీ! ఇపుడు లొకటి రెండుబడి యొకటివచ్చినను ధర్మంబు వదలకుము. కోపముపశమించుకొనుము.

సైరంధ్రి:— నాథా! నేనీపాటి దుఃఖంబు సైరింపనోపుదునుగాని ఇటువంటికల్లోలములభంగి నిరంతరముగ నొకటిపైనొకటివచ్చు మహోత్తరవ్యసనంబు నేనెటు సైరింపనే ప్రభూ?

భీమసేనుడు:— పురంధ్రీ శిరోమణీ! పరమపతివ్రతవగు నీకు నే హితము నుపదేశింపవలెనా? కళ్యాణమా! ద్యుమత్సేనపుత్రుని పట్టి రూపంబుఁబాల్పిన భార్గవచ్యవనునిఁ సేవించిన సుకన్య సుఖములు పడయదా? జనకరాజసుత వనవాస సంకటములంబడి రాక్షసబాధితయయి తుదకుఁ దనపతిఁగూడి సర్వసౌఖ్యములనందదా? ప్రాణప్రియా! లోపాముద్ర తనపతికిఁగాను పడిన యగచాట్లు నీవెఱుఁగవా? అనిందితయగు సావిత్రి తన పాతివ్రత్య సామర్థ్యంబున యమునకుఁబోయి తనమగని సత్యవంతునకుఁ ప్రాణంబులు వరంబుగఁ గొని క్షేమంబుననుండదా? అటులనే నీవును మానసంబునఁ బతిభక్తి మఱవక కష్టములకోర్చి కొన్నాళ్ళుండుము. అజ్ఞాతవత్సరంబు సమీపించినది. ఇఁకనొక పక్షమున్నది. [illegible] వగుదువు.

సైరంధ్రి:— ప్రాణనాథా! నేనింతగ మొరయిడినది నా సంకటమునకొక్కటియె కాదు. పరులసంకటముఁజూచి యోర్వఁజాల. ఆ దుష్టాత్ముఁడు కీచకుడు సరివారిలో నన్నుఁ బరిహాసంబుఁజేసి కామకేళికి నన్నుఁ బిలుచుచున్నవాఁడు. కుపితనై నే ధిక్కరించినపుడెంతయు నన్నుఁ గాలఁదన్నుచుండును. ఓరీ! మూఢా గంధర్వపంచకంబునకు నేను ప్రియమహిషిని. శౌర్యసాహసవంతులైన వారలిగిరేని నిను రూపుమాపుదురని భీతిగొల్ప గంధర్వులేవురు గాదు, గంధర్వ శతసహస్రములువచ్చి ననువారింపఁ జాలరని ప్రల్లదంబులు బలుకుచుండును. నాథా! వాఁడు ధర్మత్యక్తుఁడు. పరస్త్రీ రక్తుఁడు. పరస్త్రీ పరవిత్తాపహారి. కాముపరతంత్రుఁడు. కావున నాథా! వాఁడు బ్రతికియుండిన ధర్మలోపంబు సంభవించునొకటి. మీకుభార్య దక్కదనునది మఱియొకటి. ప్రాణేశ్వరా! భార్యను రక్షించినగదా సంతతి రక్షితమగు. సంతతిరక్షించినగదా తానురక్షితుడగు. భీమసేనా! వాఁడు బ్రతికియుండిన

నిన్నే యనన్యంబులకు కాకుండగు. ఆ దురాత్ముండు నన్ను వదలఁడు. వానికి నే లోఁబడను. కావున నాకు మృత్యువే నిజము. రేపు ప్రాతః కాలంబులో వాని ప్రాణంబును గొనకుండినచో నీ కంటఁబడుట నీ ప్రియ భామను నా ప్రాణంబులు వ్యయింపబడునని యథార్థము.

వలలుఁడు:—సుచిస్మితా! ఎంతటిసాహసంబొనర్చ సమకట్టితివి. నీ దుఃఖకారకులను మాన్పను. ఆ కీచకునితో నేఁటిరాత్రి నర్తనశాలకు సంగమనిమిత్తము రమ్మని సంకేతంబు చేయుము. పిదప గాఢాంధకారంబున వానికట్టెదు రనిర్దిష్టకముగ వచ్చిన వాని తాత ముత్తాతలం జూపించెదను. ఊరడిల్లుము. నీ కిపుడవచ్చు బాలాకాలముపైంచి. వచ్చెదనని సఖికిఁ బ్రసంగమున్న నకుఁ గాపాడంబవలెను. కావున బోయిరమ్ము.

సైరంధ్రి:—నాథా! సంతసించితి. పోయివచ్చెద. రేపు రాత్రి వానిని నర్తనశాలకు వచ్చునట్లు సంకేతంబొనర్చి కలిపించెద. మీరలేగివచ్చిన నీ భార్య నీసొమ్ము కాదసుమా.

వలలుఁడు:—ప్రేయసీ! సందేహములేదు. నీకంటె నాకున్న సేనా ధాత్రియుండెను. నీవు పోయిరమ్ము.

అనుబంధము ౩౫.

(నిష్క్రమణము.)

ద్వి తీ య రం గ ము.

కీచకుఁడు - సైరంధ్రి.

సైరంధ్రి:— అహా! పరపురుషునిజూచి మదనసంతాప సల్లాపము లాడినందుకు ప్రాప్తి పతివ్రతనగు నాకు సంభవించెనే? ఏమిసేయుదు? అటుచేయనేని యీ దురాత్ముని కీచకుని యమునింటి యతిథిగా జేయుమార్గమెద్ది? నా ప్రాణపతి పవనతనయుఁడు నర్తనశాల సంకేతస్థానముగా నేర్పరచి ఆ కీచకాధముని నచటికి పిలుచుకొనిరమ్మని యాజ్ఞయిచ్చెను. అటుచేయనేని తలపెట్టుకొనిన కార్యంబెల్ల విఫలంబగునుగదా? పరపురుషునితో భాషించిన పాపంబు నాకువచ్చినను రానిమ్ము. పాపాత్మునిజంపి భూభారంబు దగ్గించిన పుణ్యంబువచ్చినంజాలు. అట్టిపాపంబు వెన్నంటునట్లు దైవప్రార్థనఁజేసెద.

సీ॥ పలుకులు పెరబెట్టి పలుపలాకర్షించి

పూనినక్షణగా చెనెవ్వానిమహిమ

సతిసునందని భానునితి బాపిపతివ్రతి

బోనాసజేసె నెవ్వానిమహిమ

సాహసంబుననతి సావిత్రినాథుని

బ్రతికించె నెవ్వానికరుణ

చక్కనుజేసె క్కా స్వచ్ఛముగా సా

సీతసతిఁ గాచె నెవ్వానిఘనత,

గీ॥ అట్టిదేవ ప్రముహిమ పత్నిగానన్ను

నాదుమనమునందు నాథునిలిపి

భూరిసాహసంబు బూనితి పత్నిగా

మానమూనఁబోను తెలుసుకొనుమా,

కాంచితివి. నాపాతివ్రత్యము సద్యఃకాపాడుగాక. ఆ పరమాత్ముండు తనపు దిగవదిసవముకొంబున ఓడము పసపుంచు మునుకపనపాంఛ యుద్ధస్వరూపుడు చలించి నను చేరవచ్చును. అప్పుడుగదా నా సాహసంబుంపుకు చూపవలయు (అనుచు మందిరంబున అచటనచట పనిసేయుందానిబలె సంచరించుచుండును.)

కీచకుఁడు:—(ద్రౌపదింజూచి) భామినీ! వేళ్లపై రేల యిటు గోలతనంబున నటించెదవు? భామామణీ! నీ పదపద్మంబులెప్పుడు కొలుచుయోగ్యత కలుగునో అది సౌభాగ్యకాలంబని తలంచు. నీ దాసునిపై యేలయింతగ పేసరిల్లెదవు. సర్వోత్కృష్టుని సేవవాల్లభోని కాదేని కామసౌఖ్యవైరాగ్యము నీ మనంబున తిరంబుగ నెలకొన్నదియో? నిజంబెఱుంగ చెప్పుము. మించుబోణీ! ఒకయింతక నను గరుణించిజాలిన సౌభాగ్యముకుండునా? చేలా! యీ జాలము నీ నెదవేల? నా తనులము అలపిప్రచ్చెదవేలని నిత్యలక్ష్మీలతికాలవాలమను యిసంతభోగముల నన్నేలుచు సుహించుము. రాజమహిళాయానా!

గ్రహణసమయంబుల సకలరాజులను జయించి భూజనులనేలు రాజును నేను. విరాటుండు రాజనునది నామమాత్రమేను. పదివేవుర మదవతుల సేవెడకి పట్టినం నాకష్టంబువచ్చువాడెవ్వండు యీ భూతలమిందేను. కంటివిగదా? నిన్నటిదినంబున విరటునిముంగిట నిన్నుంబట్టినప్పుడు పోట్లాడునప్పు డెయొక్క డైన నిన్ను విడిపించెనా. ఉపేక్షచే నేనేవదలితిని. గంధర్వులేవ్వరు నీపతులుగలవారని పౌరుషములు బలికితివే? అందున నొక్కండైన నిన్ను విడిపింపజూచెనే? నీకేల యీ జాలతనము? రారమ్ము. (అనుచు పట్టఁబోవును.)

సైరంధ్రి:—కీచకా! త్వరపడకుము. మనోజాతతాపులకు నీచిత్తమత్తించిన వాఁడవుగావున కర్తవ్యకార్యంబు నీకుం దెలియదు. పలదనియెంత చెప్పినను అలరులవిలుకానికి లోనైపైఁబడవచ్చెదవు. నీవుమగవాఁడవుగాన నీతగులము వెలివేసికొంటివి. మగువలట్టివారుగారు. ఎంతకష్టతరములంబులఁ బొగలినను దానిని వెలివేయక మనంబునం దాచికొనియుందురు. ఈరహస్యంబు నీవెఱింగిరహస్యంబు వెలిపడనట్టి మార్గంబు వెదకి నీమదిగోరిన దివ్యభవ్య భోగంబుల భవింపుము.

కీచకుఁడు:—లతాంగీ! లతాయుధుండను నా ధృతినంతయు నీకు బోగొట్టెగావున నాకుం గర్తవ్యాకర్తవ్యంబులుం దెలియవు. నీ యాజ్ఞకుంలోబడినవాఁడను. ఎటులొనర్చిన నిజాభిమతంబౌనగునో దానిదారి దెల్పుము. అనురాగాయత్త చిత్తమై మనసిజ రాజరాజ్యలక్ష్మిని నాచేఁగూర్పుము.

సైరంధ్రి:—కీచకా! మనయుత్తర మొదలగు మత్తకాశినులు నృత్తము నేర్చు నర్తనశాలకు యీనడిరేయి నీవువచ్చితివేని అందు నీ చిత్తవృత్తికి దగినభంగి శాశ్వతసుఖంబందనగు. అంతవరకు తత్తరపడకుము మత్తిల్లి నిద్రాపరవశుండవై కార్యంబు చేమరకుము. ఈ రహస్యంబు వెలిబడనీకుము.

కీచకుఁడు:—నలినాననా! నన్నానందసాగరంబున ముంచితివి. విరహాతప్తుడనై ననాకు నిదురవచ్చునా?

సైరంధ్రి:—కీచకా! అట్టి సమయంబున నీవొక్కరుండవుగ రావలయు సుమా. మఱియు నీ వెంటవచ్చిన నేనచట నిలువఁదాననుగాను. నిజమిది కీచకా! ఇది

జనసంచారరహితము. అనుమానములేక మనమిట్లు మాటలాడుచుండుట వలన లేనిపోని నిందలేని అవమానంబగు. కావున శైఘ్రంబ నీవు వెళ్లుము.

కీచకుఁడు:—క్షామా! పోయివచ్చెద.

సైరంధ్రి:—పోయిరమ్ము.

కీచకుఁడు:—సుందరీ! సమయము మరవకుము.

సైరంధ్రి:—నేనెంతమాత్రము మరవను. వెళ్లుము.

(కీచకుఁడు నిష్క్రమించును.)

సైరంధ్రి:—(స్వగతము) నేఁడర్ధరాత్రికి వీనికి ఆయుఃకాలప్రమాణంబు తీరునని వీని నొసట విధాత వ్రాసినాఁడు. నేఁటితో యీ కంటకునితో పరస్త్రీలకుఁ గలుగు బాధలెల్ల దీరును. నేనిప్పుడేపోయి భీమునకీ వ్యాసంగము చెప్పెద.

(నిష్క్రమించును.)

తృతీయరంగము.

నర్తనశాల - చీకటిగానుండును.

భీముఁడొక మంచముపై బరుండియుండును. ద్రౌపది యొకమూల నిలచియుండును.

కీచకుఁడు:—(ప్రవేశించి మంచముకడ్డకుఁబోయి) మానినీమణీ! మన్మనోహారిణీ! మనోహరంబగు మధువుఁదెచ్చినాడను. మానసానందంబుగ సేవింపుము. కామినీ! మరుసాయకములనొచ్చితి. నారీమణీ! నామరూపంబుఁజూచిన నారీమణి మరియొకనినైన కోరునా? వరకుసేయునా! నా లావణ్యంబుఁజూచి యిచ్చమెచ్చని మెచ్చులాడి ప్రపంచంబునంగలడా? నా విలాసంబు భావంబునదలచినపడతి మారభల్లంబుల నొవ్వక ప్రపంచంబున నిలుచుటెట్టుల! ఆ లస్యంబేలలెమ్ము. మదసాళికిరమ్ము.

వలలుఁడు:—కీచకా! అట్టివాఁడవునీవు కావుసవే నిన్ను నీవు పొగడుకొందువు. ననుఁబోలు ఆడుదాని యీ పుడమిని రూపవతైన గంటివేమో తెలుపు. నన్నితర స్త్రీలతో బోల్పక నీశరీరము నా శరీరముతోఁజేర్చి సప్పుడేనీకు శాశ్వతమగు స్వర్గానందంబు గలుగును. కీచకా! దూరమ్మున నిలచితివేల? సరసకు రమ్ము. పేలందిమ్ము.

ఉ॥ చింతలఁబెట్టితి నీకును గపీశసుఖంబులు గూర్పనెంచి యే
కాంతము నందు నిల్పితివి కానవె కీచకముండు నెన్నఁడే
కాంతను నీప్రభుత్వముఁ గడంగాంచఁగ నెంతువె నన్నుఁ గూడినన్
చెంతను కష్టమున్న పునిచింతను దీర్చెదచిత్రకేళిలోన్.

కీచకుఁడు:— సైరంధ్రీ! మనమిక్కడ యన్యోన్య స్తోత్రపాత్రులగుచు ప్రొద్దుపుచ్చనేల? శయ్యాసుఖంబనుభవించు కాలమిది. రమ్ము. (అనుచు ముందరికిం బోయి వానిఁ బట్టి తెలిసి) (స్వగతము) ఛీ! నేనుదినిసంతసించినట్టు నీదేహముకు సుమకోమలమైన సౌఖ్యముండెను ఇట్టి కఠినత్వ మహించినది. నేనుదాని రొమ్ముపైచేయుంచితి కాఁబోలు. గానివిచ్చిన పాషాణముకంటెను కఠినము కాఁబోలు. (అనుచు మరల సమీపించి ముట్టుకొనియును. వలలుఁడు లేచును.)

కీచకుఁడు:— ఓరీ! నారీవేషంబుబూని మోసగింపవచ్చితివియా! నీవొక పురుషుండవా.

భీముఁడు:— ఓరీ! నీచా! పరభామల కాశించువాఁడు పాతకంబెవ్వనికిఁ గలదో? ఇక్క! దేనిన్ను జల్పి భూభార మణగింతును. (అనుచు కీచకుని బట్టును.) (కీచకుని క్రిందఁబడవైచి పైనగూర్చుండి) ఓరీ కామాంధా. పరకామినిని కామించిన ఫలితంబునీ కంఠంబునకు కాలపాశమాయెను. చూచితివియా? ఇదిగో నీకాలు చేతులు విరిచి చిత్రవధగావించెద. (అనుచు వానిఁ జంపును) సైరంధ్రీ! నిన్నేచిన పాపాత్మునకు గలిగిన చిత్రవధ గన్నులార జూచితివిగదా? మెల్లనబోయి సుఖముననిద్రింపుము. నేనును పటలెఱుగ నటుపోయెద. పరకామినుల బాధించు పాపికి గలుగు ప్రాయశ్చిత్తంబిదియని ప్రపంచ జనులెల్లరు తెలియుదురుగాక. మనమిచట నిలువంబనదు. పోవుదము రమ్ము.

అ ను బం ధ ము ౪౦.

మం గ ళ ము.

Appendix—అనుబంధము.

అనుబంధము 1.

మోహనరాగము - ఆదితాళము,

సూత్ర:—శ్రీదేవా మహాదేవా భావమ్మున నిను సదా సంస్మరింతూ ॥ ప ॥
మున్నుని నిన్ను మనమునందు దినదినము నే మదిగ
నయభయములఁ దీసుకొంచేతుగా గనుమను కరుణగ ॥ శ్రీ ॥ ౧ ॥
కాలకాలముల నిన్నుగా కలుష హరా కృపఁ బ్రోవగ
వేఁడెదను నిరతము కనుకరుణగ
దురితహరా ఫణిధరా భావమ్మున నిను సదా సంస్మరింతూ ॥ శ్రీ ॥ ౨ ॥

అనుబంధము 2.

హిందూస్థానితోడిరాగము - ఆదితాళము.

ధర్మరాజు:—తాపాము సైపను మోహానీజేరను తాపోన్నకు శ్రీవగ ॥ ప ॥
కాసగ బడుచుగ కానాను వనయుక్ మనరేయి మహానంక మానాను
మనావుల తల్లకమారమే సుఖ ముపోనెను చేసెమతాక రేలుంబనలు
వైరులబాధల ఘోరాముఁదయ్యెను మోహవనము
మానాముసీటి సుకుగాను

అనుబంధము 3.

కల్యాణిరాగము - త్రిశ్రగతితాళము.

అర్జునుడు:—రారమరమున నిలువుమువేగా ధీరవృత్తినీ నిలువర దురమున నిలిచనుగ
కిరాతక:—శౌరవలుకకు యిటువలెనీవు శూరధర్మము సలుపుము నిలువర దురమున
అర్జునుడు:—యిదెమాపు పదునగుశరము గదియునునిన్నూ వదిలముగాను నిలువు
ము నీవుమాట తేలిక దిటముగ యిమెనిలుకటెల్లుద.
కిరాతక:—వలువాలా బడెనిక వలదూ వలుకగనీకూ ఫలముగునేమ ఫలమునునూ
బాలునీశరములువ్యయమవరు వనునైకపటి.

అర్జునుడు:—హా యనీ బలెపోయనొపుడె [illegible]రాయితు మదమున గురుబలమూ బలపు
లు సేయువాడ చాలును నీ పలుకులు.

కిరాతక:—మల్లయుద్ధము చెల్లిపోయెక ఘోరకా ఫమా నిలుకలు కారులు పలుకనేల,
చాలు మేలుకాదు అలమునానూ నిలువుము.

అర్జునుడు:—ఓరిపలుకకురా. రారాదురమున నీవికాయుక బలము నీకూయగనలిపి కాచిం
తుమగనరా చేరానరసకురా రారాకలా శమాభరమున దురమునసెవరర

కిరాతక:—మీరీపలుకకురా ఘోరాదిటమునరా పూర్వరాశపములాదె గాచింత్తును నరా
చేరింత్తువు యమున నైరావక నిజాంపాలు చాలపలుకులు. వనిని చను
మిరపనుటను.

అ ను బం ధ ము 4.

ఆరభిరాగము-ఆదితాళము.

ఇంద్రః:— నేను అమరవిభుడ నిజెకనుమా ||ప||
రేనునీ జనాకుడనూ పార్థ ||అను||
నీకు జయత్వాయూ మెచ్చితివనామున, నెమ్మదిగాంచు నీవు యీ భూమిని
నందనసౌఖ్యము లందుచుసురపురి, యందున నిల్చియుందువు రమ్మిక నాతనయా

అ ను బం ధ ము 5.

కానడ-రాగము-ఆదితాళము.

ఊర్వశి:—మానసము రెమ్ము - చెదరె - మనసిజశరధారను || ప ||
తాళనుజాలనూ - తారిది - బడలితి - తాళజాలా
రయ్యో మనసిజ శరధారను || మా ||
రూపము-ప్రాయము-మావెనా-ధైర్యము-ఓపా
కాప-మేపా-మనసిజశరధారను ||మా||

అ ను బం ధ ము 6.

కాంబోజిరాగము - రూపకతాళము.

ఊర్వశి:—తాళజాలనూ - వెతలాగుండుచూ - నేను || తా ||

మనమారగ - మాటలని - తనివిగాంచనివు
కామిణీ - మననేలభూమిచేటుగ - మానమేల చాలు చాలు || తా ||
నైర ప్రాయము - చేస్తకానిని - అరసికూడని
వరవర్ణనీ - గుసభార - మాయభారతి
మారుజాప - క్ష్యాసమాగు || తా ||

అ ను బ ం ధ ము 7

కాపిరాగము - ఆదితాళము

ఊర్ధ్వశి:— మారశరభారసగలా నేతాళ - నేను ||మా||
కమకంబీతినే-కనుతా భానునే
కాంతుడిగోనను-కలచేకినుమ-చలమువలను-వలదిగోరిని ||మా||
ముద్దూల-మోహనాంగ-మలావవలదునమ్మా .
మోహమునబ్బంగని-కేళీ-సుఖకేళి-విహారా-రతిచేల్చార
భావభావు-మతమార హితమూర హిదిదేర ||మా||

అ ను బ ం ధ ము 8.

కేదారరాగము-రూపకతాళము,

అష్టమదము:—సతినీకువలదమ్మా సుక్షీలిగని హితమూగనుమ || ప ||
మరునిశరములగురికి నిలుపకతరుణివరమును చెలియకా
నరకబాధలు గోరుచెకనన్యాయ వనమునుయిందుముఖి ||౧||
కలుషవర్తనచెలువ వదలుమగరిత విధులను తెలియుమా||
అలరువిల్తుని - బారికిఅగునమ్మ వదలుమకీడుగతి ||౨||

అ ను బ ం ధ ము 9.

రాగమాలిక-

కాంభోజిరాగము - ఆదితాళము.

ఊర్వశి:— మారునీ-ఉలుకూ-ములుకు-లెవను-కదినిచెరప మనేలవశమా ||౧||
అష్టమ:— చోకోకే-పడిగా-చెదుగా-కలుష-మతిని-మనముగలవనగునే ||౨||

మోహన-రాగము.

ఉద్గ్రాహి:— కాలము... [illegible] ...కలపక-అ[illegible]-పాప్పు[illegible]-సలుప్రము హితము [illegible]
సరసము[illegible]-పలసిన్న-[illegible]-తిలిని-[illegible]-గనిమను ||౧||

ఆభోగము:— పాతకపదము వదలి[illegible] పావములబడి అడ[illegible]
[illegible] గనిమను ||౨||

బిలహరి-రాగము,

ఉద్గ్రాహి:— [illegible] పలుకుల తలపక మది[illegible]
అలసితి [illegible] నిలుపుకరీ నిలుప[illegible] అ[illegible]వలమా ||౩||

ఆభోగము:— పలుకక [illegible] తలపకు వది వెవలును యుక్తమా
[illegible] గతి[illegible] మనుమి[illegible]చెలియా ||౩||

శ్రీ రాగము

ఉద్గ్రాహి:— [illegible] ములుకగు మీసు[illegible] లేక తమ [illegible] బహు[illegible]
చెనకమది-[illegible] [illegible]
[illegible]
[illegible] యుదిమంతయు ||౪||

ఆభోగము:— నాటి[illegible] మనసి పలుకని [illegible] అడు[illegible]
[illegible] కలుషమిది వలమపొమ్ము పలుకకు [illegible]
హితము కాదు వ్రతము కాదు వదలుము పతివ్రతను
హితా[illegible] గమనమూ మది[illegible] ||౪||

అనుబంధము 10.

కమాజురాగము - ఆదితాళము

ఉద్గ్రాహి:— మా[illegible] సరసుడ[illegible] ||మా||
పూల[illegible]పై రమలు మేలు[illegible] చాలు మే[illegible] ||మా||
కౌగిట జేరము. [illegible] కొమ్మ [illegible] || [illegible] ||
పుష్పముల[illegible] [illegible] || [illegible] ||

అ ను బం ధ ము 11.

కానడ రాగము - రూపక తాళము,

త్యాగరాజు:— ఏమీయిబ్బరా నామతినయ ॥ ప ॥

పిలయింటా వెతనంపుచు వెంబోషువచెడ ॥అను॥ భూమిజయ పిరుడవై
భూమిభుజ శూరుడవై వాసిభవనయసమిత్ర కారణమనిదు ॥ ౧ ॥
గోటలి మదివెల్పుము యూతాపకటు వెనవాముసా చేరియుటు ॥ తాపాము ॥
తీరగనె పసెదా.

అ ను బం ధ ము 12

బిలహరి రాగము-రూపక తాళము

క్షేత్రయ:— ఘాత్రవాతా-దాటసాధ్యమే

పలుకుతుండగవచ్చునే-లాభము వాని మీరగ-దాక్షీనియ్యా.
విరటునింటను వైభవహీనత, చింతాయించితిగ-వెన్నాపూనెద
కొలువునంపుచు-గోవులునంచుచు మాలినీయని కాలామేర్పడ.

అ ను బం ధ ము 13

కమాజు రాగము - రూపక తాళము

త్యాగరాజు:— పండాసమాచారితా- మీపదామూల ॥పం॥

పందితమానీర్ప వారీ మీరఆశీ
ర్వాదామూనిచివమ్మా, వనటాలపాయగసలుప ॥పం॥
అజ్ఞాతవాసాము, అరవత్సరము
యుంటూనీలిని, మాకు, నరయవీజేనలిమమా ॥పం॥

అ ను బం ధ ము 14

ఖరహరప్రియ రాగము-ఆది తాళము

త్యాగయ్య:— దేవ, దేవ దేవా దీనాధిభావా

పాలితాభవా- ఓమాధవా ॥దేవదేవ॥

పారిజాతపా-టనుజభంజనా
వాసుదేవపద-దాసులామ్రోవు.

అ ను బ ం ధ ము 15

కానడరాగము - చాపుతాళము

ధర్మ:— భామామణి భువనీ మనాబాలా
మనజాలా చింతాబ్ధి మునిఁగితే లాభమా ॥భా॥
అనుజాల నోఁడితి అతివాను ఓడితి
అకటా గతిగాన అయ్యోనైపనూ నే ॥ భా ॥
పీడును పోయెను పడిముడి పోయెను
చెడితి సన్నిటజేటులువచ్చాడె.

(26-వ పుటలో ధర్మరాజు శమీవృక్షసదనమోసికొనిచను అనినచేసదల్చిన దేవులు యీపాటపాడుదురు.)

అ ను బ ం ధ ము

జంఝూటిరాగము - ఏకతాళము

నకులసహదేవులు:— ఏదినీఅవాలినలువవాడనూ వినయమునసువు
నమునునినుమునమునగ అనుదినమునాను॥ దలచి
మనుదునూ॥ హృదయమునను వదిలము
గను, నినుగని, అనుదినమునీదు, పదముదలచుచూ.

అ ను బ ం ధ ము 16.

సావేరిరాగము - రూపకతాళము.

జరాసంధ:—మానసాము కరందివనట కానముదమును ఆహా
పెరులసిరులు వదలియైన పురలవిభవమంత
రకట ! నరుడుభూరిపీరుడాయెను హారునినోరిచి॥
పదములంది కష్టము మెరసె తరాతవారమూను
తదనమోనెడనేను నోపగాంచి ! ధరణినిలువనగునె నేను॥

అ ను బ ం ధ ము 16 2.

హిందూస్థాని కేదారరాగము - ఏకతాళము.

ఇదేమకటా వినోదము - మనబాధలు పాండవులకు శుభమే
మనఃగజాలనే నదినేగాంచి ॥ ఇది ॥ పల్ల ॥
కానసవాసంబులని వశించినగాసక్తి రిగద బాధలుతోపాడేమి ॥ఇది

అ ను బ ం ధ ము 17.

కాపిరాగము - ఆదితాళము.

కర్ణు:—పేశవలాడుచాలునిక తే
హితమే యిదినస్మృతమే మతమే ॥ వె ॥
స్త్రీగజహారియయునితమునినుగను
రూపుండసనుగనునమృమా
హితమేయిదినస్మృతమేమతమే
కావివారిగాందూచుకాపురామజక్కాడు ధీరుడవునీవు ॥ ౧ ॥

అ ను బ ం ధ ము 18.

కాఫిరాగము - అటతాళము.

కర్ణుడు:—అరె అరె శూరాధమ - మూరాడకు - నోటిత్రుళ్ళ ॥ ప ॥
అశ్వ:—పారుండయి - ధీరూబలె - పోరాటలు , కోరాకిక ॥అ॥ ప ॥
కర్ణుడు:—తిండీతిని : కండాకసి - మొండూగని - యండాకటు
అశ్వ:—భండానవు మూటాలను - దుండీగీడ - ఆడానేల
కర్ణుడు:—సుద్దూలిక - పద్దూచను - తద్దీసవు -తిండీతిని
అశ్వ:—పెద్దారిక - మేలాయిటు - మొద్దాగను - మానాముపు ॥

అ ని బ ం ధ ము 19.

మధ్యమావతిరాగము - రూపకతాళము.

అశ్వ:—వలదుకర్ణ నామలుయిక మేలాడుది తమేలామానము

కృష్ణ:---కలహాపూర్వముగవారలు సలుపగహితమేమిర
అశ్వ:---కలుగునైజరపమెటు యిటువోనర చలముతోరగి
కృష్ణ:---యింపర కలు పేరాపేలాయిని చలపోరర మానరర
అశ్వ:---చనదిటు మనమును పైకేగలవ కనుదిహితమునైప
కృష్ణ:---వినసోహా సైపాసిక వినయంబున వేడువాడి॥

అనుబంధము 19.

సురటిరాగము - ఆదితాళము.

దుశ్శాసనుడు:---మోదాపూరెము - మనమునవాతు - మేరాలేనిసంతసమాడొ
కానరానేను - వారిని వెతకబంపెను ఐటులగావేగ
చాలాసమ్మదమాయెనునాథ - సదగునచేసెదనీపనినే ॥౧॥
పాండుసుతుల - నెల్లడవెతకి - పడపగునిడుములగెడిపెనవారిగా
పటుతరవేగాముసదా పోయిజంపెదనూ - ఐటులగావేగా ॥

అనుబంధము. 20

బేగడరాగము - రూపకతాళము

కీచకుడు:--- వినరాగోరితి నామనవివినవేడువాడ॥ భూతలంబు
నందుగాంచ - భూరిపూర్ణకీర్తి దీక్షబూనిన భూరి
సత్వులుపాండుసుతులు పోలచూడకానరాదు ॥౧॥
నిత్యవ్రతముసలుపనెందు, సాహసంబుసరణిగాంచ
స్తుత్యులార వారియచట చూడమనియున్న వారో॥

అనుబంధము 21

కేదారరాగము - చాపుతాళము.

సుధేష్ణ:--- సరోరుహనేత్రావిహారమునా ॥స॥ వనతలమునా
వనితలుజేరి - ఘనసౌఖ్యకేళి - జేలాడుమునకీ ॥స॥
ఘనమగుమాపి - వనములగాంచి మనాముద
మోదావారిధిమునిగి ॥వ॥
చివురుల - చూచి. తవలకీచానామనోభవ్రా ...
... హారాముగనాజే ॥స॥

అనుబంధము 22 (1).

శంకరాభరణరాగము - రూపకతాళము

చిత్తరి:— మధుమాస-వాసరామణీయత-భాసురామానవమాతా,

చింతయేలే వాసంతవాసరములుగాంచ ||మధుమున||

పికశుకాది సుఖనినాదనికరమిచటమిగుల మనమునం ||౨||

సుమనికాయమూ, మధుకరనుతమగుచునిచట మిగులసరసమూన ||౩||

మలయపవనా నిలయమగుచు చెలరేగుచున్నము మిగులమనమున ||౪||

అలరారుచూ కలిమించుచు చాలులగలదు మిగుల మనమున ||౧౦||

అనుబంధము 22 [౨]

కేదారరాగము-చాపుతాళము

చిత్తరి:— వనసైభవము గాంచ- మురమోదమిడునసారసను ||వ||

సలుసకోవమ్మల తెలుసు వెలకులు జెలువము

అనగన చెలులతో-అలరువిల్తుని తులుకలాగను

అలకలిదె బలుబలితమగుచును ||౧||

శుకపికమ్ములనికర నాదము సుఖమునిడు

గనుమనగునా చికురితంతల చలువతావులు

సుకరమయినహితఘము గానసను ||౨||

అనుబంధము 23.

శంకరాభరణరాగము - రూపకతాళము

కలభాషిణి:— వారిజాక్షీ వనతలమునగన-వనజములా-రాజిగానరే

భాసురామయ-పరిమళము-కనుమింపు,మనమునకిరా

మోదాభితాయగా-మేలుగ-మింపుఘనతా

భావజాని- పంచశరవాపమూ-వెలిగనదే-మావితావులా

మానితాసుగా-మనమారయ-తనవమ్మ-కనుగొనలా

కాంతిని - భాసిలు - శాంతాకో - సంతసముగా

అనుబంధము 24.

కాపిరాగము-రూపకతాళము

మాలిని:— ఏమని-నేనుదూరుదునూ-హా-హా-నాదుకర్మఫలామాహా ॥పల్లవి॥
మనినిలుపుంచవేలాకో నీ ధాత్రవాతకనేను
రాజ్యవైభవంబు నీకుచు-పూజ్యతనునీటి-పుద్యచు
రోజుచుండు-సమయముంపున-రోజనలోపడనేలాకో
కాసినీడి-పన్నె కాయుచు-దాసినయితారితుంపుచు
ఘనతల్లాతరిని-మున్నటి ఆశలలోపడనేలాకో.

అనుబంధము 25.

శంకరాభరణరాగము - ఏకతాళము

కీచక:— మోహనాంగిరో నీవవదాసుడనే నీవాడనే-మనమోహనా
మారుమిరాశివాముదనాకతారితావా-నేరమికాచాల్
తాళజాల-సుందరీ-నీదారి-నేగోరి-పహారితిసె ॥ప॥

అనుబంధము 26.

రాగము - తాళము

కీచక:— రావెందూహలా-చీతికే-సుందరాంగినినే ॥ప॥
మదనువిభాదకునోర్వగ జాలనూ-మదినెంతో-సంతాపంబాయెనూ అకట
మత్తగజయానసూ-ముదముగరాలెదు
షకమే మోదోపానుయుంతానిధ్యానించు.

అనుబంధము 27.

అఠాణరాగము-అటతాళము

సైరంధ్రి:— కలసతిని కూడదిటు వలదన్నా కలిమమిదీ ఫలము వలదు ॥ప॥
మదనబాణహతి చిక్కి-కనుసృక్కి మదికలచుట మకేతునునైటు
మనమున మమతనునను ॥గ॥

పాడిగాదు అన్న నీకు పతుపతులిటువలె పలుకవు ||అ||
మనసతిరో మనసునకు మదిబెదరి మదముపీడి మరులకు
సరియై తెలికవు ||3||

అనుబంధము 28

హిందూస్థాని ఝంఝోటి రాగము - రూపక తాళము

సుశ్లేష్ట:— హితమేనాకు-హా-రామమిన్నేయాతోవమ
పరసతితలచి పాపమ్మాలాగు-మనిదెము
నాకు-వేలాగన-జేసె ఆహా
గతిగన-రమేటుగా ప్రాణసమేత నాతెటువాని
రతికెటుపంపదానా ||హి||

అనుబంధము 29

బేహాగ్ రాగము - ఆది తాళము

సుశ్లేష్ట:— పోవవేగాదాసీ-ఆలానత-చేయనోపాను.
సారమధుకరుణ-లేదపోవే-నిలువాగలానే-ఆలాసత
మ టపలాడు-చేటురాదు-తెరవాంచపనావె అలాసతా ||పో||
మాలిని-పోప్రమా-వేగామే-ఇటుతామసించెప జేలానె
మానినిపాపమ్ము-సుందవనితెపమ్ము ||పో||

అనుబంధము 30

సురటి రాగము - రూపక తాళము

కీచకోత్సు:— మానిని-రాకకనే- గాచియున్నవాడసహా
మరుశరములుతాళజాల-తరుణిరాకసల్పెనేట ||మా||
చెలువ-రూపమునుజూచి-నిలువ తేనుమహిని ||మా||
కులుకులాడి-కూడుబెటుల-బాలి-తాళ-జాల నేను ||మా||

అనుబంధము 31.

శ్రీరాగము - రూపకతాళము

కీచకుడు:— సుందరీమణీ-కామబాధితాళగ-గలనేనిక నేతాళితేల్చజాలమేల
మరుశరములను-మనామదేగాంచుమమంటలరేమే
మనోహారిణి-తరమేయిక-విలువజాలను-తరుణీ
కరుణాదాల్చినన్ను గావునతులుఁనిచెద ||సుం||

అనుబంధము 32.

బిలహరిరాగము - ఆదితాళము-

కీచకుడు:— వారిజనయనరో-దాచవుగా-చేకూమ-సుఖములు నరయగో ||వా||
మారునిశరములబ్రూరాతమనుజక్కీ- తాదీతినను జూడుసారస
గంధిరో ||వన్ను||
జాలాముపలదిక-లోలాక్షిరోరీక్ష
గలయములాలనజేలుజేలాగపలుకకు మేలాతేనము
వినుమ-బాళినితాళాను కాలాముపోవునూ.
సైరంధ్రి:—నీచాత్మ-ననువిడు నిందాక్యాము రారోచాకు నన్నుయింత రోగేదీనికేచాత
పాతమీది
రోరాచాననలుపర - దాచకతెలిపితి - తాలీమీఖానుసూ||
క్రూరాత్మపలుకకు క్రొవ్వివడి - మారునిశరముల
మందీతరె వారిజనయనల తాదీమనలుట
కూకూలనన్నమే దూరముపోవర ||నీ||

అనుబంధము 33.

సురటిరాగము - రూపకతాళము

సైరంధ్రి:—భీమారికాలాంతక - వీరికిజైపలుకాగా
నేమామస్తునేలాచాలి - బాధలనుబాపు

లేతెమ్ము వేగమెల్ల - ఖలునిజంపగటూను
కాలామయ్యె నేడు కనివానివధియింపు||

అనుబంధము 34

భైరవిరాగము - ఆదితాళము

ప:— ప్రాణనాథ తెమ్ము పాపిజంపగాను
మేను బాయుదు - కానివాడు భీమ
లేపు రేయివాని ఖాపకంటి వాని
ప్రాపు లేదని రాపు దానసేను||

అనుబంధము 35

బిలహరిరాగము - ఆదితాళము

ప:— సరసతసము మీరగనే - నాథుని నా - కౌగిటిలో
భూరి ధైర్యసార మెల్ల - పీల్చితి నా శక్తి చే||

అనుబంధము 36

ఇంగ్లీషునోటు రాగము - తిశ్రగతి తాళము

శ్రీవరా మురా సురా హరా కరుణా భరణా
నిజభక్త భరణ చారుతరుణ శోకహరణ || శ్రీ ||
నీకోమల పదసారస భక్తి దానమునుగా-నీ [illegible]
కైవల్యపద సౌఖ్యము ప్రాకటముగనుగా [illegible]
నాథ నా సంగము కరుణగా నొచ్చితి శరణు [illegible] నాకీ
డనుతా కరిసౌఖ్యకృతా సూచితతా దీనపాలా వేడెదను తా|| శ్రీ

ప్రకటన.

బళ్లారిలో వకీలుగా నుండిన

కీ. శే. బ్ర. శ్రీ. కోలాచలం శ్రీనివాసరావుగారిచే

రచియింపబడిన

ఈక్రింద వివరించిన నాటకములన్నియును విక్రయమునకు సిద్ధముగా నున్నయవి. మిగత నాటకము లతిత్వరలో ముద్రింపబడును.

నాటకముల వివరము.

1 రామరాజచరిత్రము
2 సుల్తానాచాందుబీ.
3 రుక్మాంగదచరిత్రము.
4 సత్యహరిశ్చంద్రీయము.
5 కుశలవచరిత్రము
6 పాదుకాపట్టాభిషేకము
7 ద్రౌపదీమానసంరక్షణము
8 కీచకవధ
9 మైరావణ
10 సీతాకల్యాణము
11 శ్రీరామజననము
12 లంకాదహనము
13 గిరిజాకల్యాణము
14 సునందనీపరిణయము
15 సుఖమంజరీపరిణయము
16 శిలాదిత్య

17 ఆంధ్రకృతాగస్త్య భారతము (పద్యకావ్యము.) సభాపర్వముపరకు.

18 Dramatic history of the world (in English.)